WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 73
సోమవారం
18.11. 2024

- వయస్సుకు మించిన బ్యాగు బరువు... ప్రైవేట్ స్కూళ్లలో పోటాపోటీ
- చదువే తప్ప ఆటలెక్కడ... మార్కుల పోటీలో వెంటాడుతున్న భయం
- చిన్నారుల్లో పెరుగుతున్న అనారోగ్యసమస్యలు... కేంద్ర ఆరోగ్య శాఖ హెచ్చరికలు

# బ్యాగ్ బరువు తగ్గేదెప్పుడు?

04

## కంప్యూటర్ కాలంలోనూ విద్యార్థులకు కష్టాలేనా..!

చిన్నారుల భవితవ్యం పై చర్చ జరగాలని పలువురు విద్యారంగా నిపుణులు కోరుతున్నారు. కంప్యూటర్ల కాలంలోనూ బ్యాగుల బరువుకంప్యూటర్ల కాలంలోనూ బ్యాగుల బరువు మోత తప్పడం లేదంటున్నారు. ఆధునిక బోధన విధానం లోనూ చిన్నారుల సాంఘిక ఒత్తిడి నుంచి బయటపడటం లేదన్న విమర్శలు ఉన్నాయి ఉల్లాసాన్నిచ్చే క్రీడలు కనిపించడం లేదు ఉత్సాహాన్ని ఇచ్చే వాతావరణానికి దూరమవుతున్నారు. కేంద్ర విద్యా శాఖ సైతం ఈ వాస్తవాలను ఒప్పుకుంది. చిన్నారులను బరువులు మోతా నుంచి బయటపడేయాలని సూచనలు చేసింది. కానీ ఎక్కడ ఇది అమలుకు నోచుకోవడం లేదు.

- వారధి న్యూస్, మెదక్ బ్యూరో





# పేదలపై సర్కారు యుద్ధం

రేవంత్ మళ్లీ ముఖ్యమంత్రి కాలేడు

- భయానక పరిస్థితుల్లో మూసీ రివర్ బెడ్ ప్రజలు
- ఇండ్లను కూల్చకుండా అభివృద్ధి చేస్తామంటే నా జీతం ఇస్తా : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ముగిసిన బీజేపీ మూసీ నిద్ర

03

గుజరాత్ మోడల్‌కు తెలంగాణ రైజింగ్ మోడల్ కౌంటర్ అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ సమీపంలో సబర్మతి నది రివర్ ఫ్రంట్ చేసినప్పుడు ఇప్పటి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చప్పట్లు కొట్టారని, ఆ సమయంలో ఆ నదీ పరీవాహక ప్రాంతాల్లో దాదాపు 50 వేల మందికి పైగా ప్రజలను తరలించారని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు.



# ఎవరేం చేసినా.. మేం చేసేది చేస్తాం..

## గుజరాత్ మోడల్ ఫెయిల్ అయ్యిందా?

- సబర్మతి ప్రక్షాళనపై ఎందుకు ప్రశ్నించరు?
- ఆ సమయంలో 50 వేల మందిని తరలించారు
- ప్రజలను మోసం చేయడానికి కేంద్రమంత్రి యత్నం
- మూసీ ప్రాజెక్ట్‌ను ఎందుకు అడ్డుపడుతున్నారు?
- మూసీని బాగుచేయడం బీజేపీకి ఇష్టం లేదా?
- మహారాష్ట్రలో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 17 : మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న సీఎం రేవంత్.. ఆదివారం నేషనల్ మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు పై విధంగా స్పందించారు. కిషన్ రెడ్డి, బీజేపీపై సెటైర్లు వేశారు. మూసీ ప్రాజెక్టుకు ఎందుకు అడ్డు పడుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ నేతల బస్తీ నిద్రపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కిషన్ రెడ్డి టార్గెట్‌గా రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. సబర్మతి ప్రక్షాళనపై కిషన్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. గుజరాత్ మోడల్ దేశానికి

మిగతా 2 లో

## మిడ్ మానేర్ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్, నవంబర్17:** మిడ్ మానేరు నిర్వాసితుల కల నెరవేరింది. ఎళ్లతరబడి ఎదురుచూపులకు తెరపడింది. మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు గుడ్ న్యూస్ తెలిపింది. ప్రాజెక్ట్ సమయంలో ఇళ్లు, స్థలాలు కోల్పోయి నష్టపరిహారం కోసం పడిగాపులు కాస్తున్న నిర్వాసితులకు ఎట్టకేలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 12 గ్రామాలలోని నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది.



## ఖమ్మం మెడికల్‌కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- ఎంబీబీఎస్‌విద్యార్థికి గుండు కొట్టించిన ప్రొఫెసర్
- యాంటీ ర్యాగింగ్‌కమిటీ ఇన్‌చార్జి నిర్వాకం
- విషయాన్ని గోప్యంగా ఉంచిన ప్రిన్సిపాల్
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- ఘటనపై మంత్రి రాజనర్సింహ ఆగ్రహం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

03



## ముగ్గురు పిల్లలు సహా తల్లీ కిడ్నాప్!

- కోడలు, పిల్లలతో జాడలేదని అత్త ఫిర్యాదు
- ఆటోడ్రైవర్‌పై కుటుంబ సభ్యుల అనుమానం
- విషయం తెలుసుకొని బెహరన్ దేశం నుంచి వచ్చిన భర్త
- నెట్వర్క్‌కు దొరకడం లేదని పోలీసుల ఉదాసీనత
- ఐదు రోజులుగా కనిపించని కుటుంబం
- కోరుట్లలో వివాహిత కిడ్నాప్ కలకలం

03

## ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం



- అందోల్-జోగిపేటలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి దామోదర
- తొమ్మిదిన్నరేండ్ల నిరంకుశ పాలన
- కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని ఆవేదన
- త్వరలో జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు

అందోల్, నవంబర్17 : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేటలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను ఆదివారం రాత్రి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.

మిగతా 2 లో

## గ్రూప్ 3 పరీక్షలు ప్రారంభం..



- తొలిరోజు పేపర్-1ఎగ్జామ్ ప్రశాంతం
- 10 గంటలకు మొదలైన పరీక్షలు
- ఆలస్యంగా వచ్చిన వారికి నో ఎంట్రీ
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు
- అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ విషెస్

03



## కేటీఆర్ అరెస్ట్ కథ కంచికి..

ఢిల్లీకి పోగానే కేసులు ఖతం

- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కాం గాలికే..
- కలెక్టర్ పై దాడి సూత్రధారి అని తేలినా అంతే..
- కేటీఆర్ ను అరెస్ట్ చేయకపోవడం సర్కార్ చేతగానితనమే
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌హాట్‌కామెంట్స్

## భయం వద్దు.. బీజేపీ ఉంది మీకు

మూసీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్, నవంబర్17 : హైడ్రా కూల్చివేతల నుంచి పేదలకు అండగా ఉంటామని.. ఎవరూ ఆందోళన చెందవద్దని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు. మూసీ నది సరిహద్దు ప్రాంత పరిరక్షణ కోసం కూల్చివేతల చేపడు తున్న రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. మూసీ నది పరీవాహక ప్రాంతాల ప్రజలు కూల్చివేతలపై ఎలాంటి భయం ఉంచుకోవద్దని

మిగతా 2 లో

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్

# గుజరాత్ మోడల్ ఫెయిల్ అయ్యిందా?

మొదటి పేజీ తరువాయి

ఆదర్శమంటున్నారు.. మూసీ ప్రాజెక్ట్‌కు మాత్రం ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ వద్దంటున్నారంటే.. గుజరాత్ మోడల్ ఫెయిల్ అయ్యిందా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మూసీని బాగుచేయడం బీజేపీకి ఇష్టం లేదన్న రేవంత్ రెడ్డి.. మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేలా షిండేను వాడుకున్నారని.. తెలంగాణలో కిషన్‌రెడ్డిని వాడుకుంటున్నారు అని విమర్శలు గుప్పించారు. అభివృద్ధిలో కాంగ్రెస్ మోడల్ ప్రసిద్ధి చెందితే, గుజరాత్ మోడల్ విఫలమవుతుందని విమర్శించారు. మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా అదే చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లు ఏమి చేస్తారో చేసుకోనివ్వండి.. మేము చేసేది చేస్తాం.. మూసీ నది సందరీకరణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలు

తెలంగాణలో వరి దిగుబడి పెరగడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల ఘనత ఇది అని ప్రశంసలు కురిపించారు. కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందని బీఆర్ఎస్ చేసిన ప్రచారం తప్పని తేలిపోయిందన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి.. నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా.. కాళే శ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని ఆనందం వ్యక్తం చేశారు. రికార్డు స్థాయి వరి పంట దిగుబడి తెలంగాణ రైతుల ఘనత అని ముఖ్యమంత్రి అన్నారు. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితమని, తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమన్నారు. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు అని ఆ పోస్టులో పేర్కొన్నారు. కాగా, గతేడాది



65.94 లక్షల ఎకరాల్లో వరిసాగు కాగా, 144.8 లక్షల టన్నుల పంట ఉత్పత్తి అయ్యింది. ఈ ఏడాది 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 153 లక్షల టన్నుల వరిపంట ఉత్పత్తి జరిగినట్లు ప్రభుత్వం తెలిపింది.

### గ్రూప్ 3 అభ్యర్థులకు సీఎం విషెస్

తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి విషెస్ చెప్పారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'ఈ రోజు గ్రూప్ –3 పరీక్షకు హాజరవుతున్న ఉద్యోగార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ పరీక్షలో మీరు విజయం సాధించి.. కొలువుల కలలను సాకారం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ తెలిపారు.

# పేదలపై సర్కారు యుద్ధం

- రేవంత్ మళ్లీ ముఖ్యమంత్రి కాలేడు
- భయానక పరిస్థితుల్లో మూసీ రివర్ బెడ్ ప్రజలు
- ఇండ్లను కూల్చకుండా అభివృద్ధి చేస్తామంటే
- నా జీతం ఇస్తా : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ముగిసిన బీజేపీ మూసీ నిద్ర



హైదరాబాద్, నవంబర్17: మూసీ పునరుజ్జీవంటూ పేదలపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఒక్క టర్మ్ మాత్రమే ముఖ్యమంత్రిగా ఉంటారని, అది కూడా ఆ పార్టీ నాయకులు ఆయనకు సహకారం అందిస్తేనే సీఎంగా కొనసాగుతారని తెలిపారు. మూసీ పక్కన ఇండ్లు కూల్చివేస్తారనే భయంతో ఒక్క తులసీ రాంనగర్‌లోనే గుండె పోటుతో 9 నుంచి 10 మంది చనిపోయారని తెలిపారు. బీజేపీ మూసీ నిద్ర అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కోటిమంది డ్రైనేజీ నీళ్లు మూసీలో వెళ్తుంది.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి. సీఎం ముందుగా చేయాల్సిన పని కాలుష్య జలాలు మూసీలో కలవకుండా చేయండి. నిజాం రిటైనింగ్ వాల్ కట్టినట్టు హైకోర్టు దగ్గర ఆనవాళ్లు ఉన్నాయి. డ్రైనేజీ సంగతి తేల్చకుండా ఇల్లు కూల్చడం ద్వారా ప్రాజెక్టు ఎలా చేపడతారు? మూసీ డీపీఆర్ ఎప్పుడు పూర్తవుతుంది? కృష్ణా నీళ్లు తెస్తారా?. గోదావరి నీళ్లు తెస్తారా?. లక్షా యాభై వేల కోట్లు ఎక్కడ నుంచి తెస్తారా? రేవంత్ పాలన ఏడాది పూర్తయ్యింది. డీపీఆర్ రావడానికి రెండేండ్లు పడుతుంది. ఒట్టేసి చెబుతున్నా.. తులసీ రాం నగర్లో దుర్గంధం వాసన రావడం లేదు. ఆయన్ను విమర్శించడానికి మాకు అనేక అంశాలు ఉన్నాయి. అయితే మా తపన అంతా పేద ప్రజల కోసమే' అని స్పష్టంచేశారు. తాము ఎవరిని రెచ్చగొట్టడం లేదని, వాళ్లు మూసీ విడిచి వెళతామంటే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు కృష్ణా , గోదావరి నీళ్లు తెస్తాం అంటే సంతోషమేనన్నారు. అది మూసీ ప్రక్షాళన పేరిట ఇండ్లను కూలగొట్టి ఇస్తాం అంటే కుదరదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తెలంగాణను ఆగం చేసే పనికి శ్రీకారం చుట్టిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిని విమర్శించడానికి మాకు అనేక అంశాలు ఉన్నాయని, అయితే తమ తపన అంతా పేద ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. నెక్స్ టైం కాంగ్రెస్ గెలవదని.. వచ్చేది తమ ప్రభుత్వమేనని.. వచ్చే గ్రేటర్ ఎన్నికలో మేయర్ పీఠం బీజేపీదేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకాయన గతంలో ఇలాగే చేసి.. అధికారం కోల్పోయి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని విమర్శించారు. ఇండ్లను కూల్చకుండా అభివృద్ధి చేస్తామంటే పార్లమెంట్ సభ్యుడిగా తన వేతనాన్ని ఇవ్వడానికి సిద్ధమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "మాకు సీఎం రేవంత్ రెడ్డి సవాళ్లు ముఖ్యం కాదు. ప్రజల కోసం నిలబడటం ముఖ్యం. మూసీ, హైడ్రాల పేరిట బుల్డోజర్లు ఇళ్ల మీదకు వస్తాయని పేద ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వారికి ధైర్యం ఇవ్వడం కోసమే మూసీ బాధితుల ఇళ్లలో బస చేయాలని నిర్ణయించాం. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనానికి ఆరంభం మాత్రమే. ముమ్ముందు మా కార్యాచరణ మరింత ఉధృతంగా ఉంటుంది" అని చెప్పారు.

# గ్రూప్ 3 పరీక్షలు ప్రారంభం..

- తొలిరోజు పేపర్-1 ఎగ్జామ్ ప్రశాంతం
- 10 గంటలకు మొదలైన పరీక్షలు
- ఆలస్యంగా వచ్చిన వారికి నో ఎంట్రీ
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు
- అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ విషెస్

హైదరాబాద్, నవంబర్17: తెలంగాణ గ్రూప్%–%3 పరీక్షలు నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. అలాగే పటిష్ట నిఘాతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే తొలిరోజే పలు చోట్ల అభ్యర్థులు కొందరు పరీక్షకు దూరమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్–3 పరీక్షలు పేపర్–1 ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించేముందు హాల్ టికెట్, గుర్తిం పు కార్డులను చెక్ చేసి పంపించారు. పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభం కావడంతో పలుచోట్ల పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం కావడంతో అభ్యర్థులకు అనుమతి నిరాకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు అభ్యర్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించలేదు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో గ్రూప్ 3 పరీక్ష రాసేందుకు ఒక్క నిమిషం ఆలస్యంగా వెళ్లిన నాగరాజు అనే అభ్యర్థి కోపంతో హాల్ టికెట్ అక్కడే చింపేసి వెళ్లిపోయాడు. ములుగులోని బ్రిలియంట్ స్కూల్ సెంటర్‌లో దీపిక, స్నేహిత అనే అభ్యర్థులు నిమిషం ఆలస్యంగా రావడంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్లలో ట్రాఫిక్ సీఐ తమ వాహనంలో విద్యార్థిని తీసుకెళ్లి సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చి మంచి మనసు చాటుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీసులు బస్టాండ్ల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఆలస్యమైన అభ్యర్థులకు, దివ్యాంగులకు ఉచితంగా ఆటోల్లో ఎగ్జామ్స్ సెంటర్‌కు తరలించారు.

# ఢిల్లీకి లగచర్ల బాధితులు

ఢిల్లీ, నవంబర్17: లగచర్ల ఫార్మా బాధితులు తమ న్యాయ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరాచక కాండపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆదివారం ఉదయం వారు ఢిల్లీ వెళ్లారు. సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలవనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్‌లో ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణకు పూనుకున్నారు. ఈక్రమంలో కొందరు రైతులు అధికారులపై తిరుగుబాటు చేశారు. ఈ ఘటనను సాకుగా తీసుకొని పోలీసులు లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో అర్ధరాత్రి పూట దాడులు చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు తెగబడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పెద్ద అన్నదమ్ముల అరాచకాలను, ఆ రోజు పోలీసులు, వారితోపాటు వచ్చిన కొందరు 'ప్రైవేట్ సైన్యం' వికృతంగా ప్రవర్తించిన తీరును కండ్లకు కట్టినట్టు శనివారం లగచర్ల బాధితులు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు వివరించారు. పక్కమీద పడుకున్న వారిని అలాగే పెడరెక్కలు విరిచిపట్టి, కొట్టుకుంటూ వ్యాన్లలో పడేసిన దౌర్జన్యకాండను మీడియా ఎదుట బాధితులు కన్నీటిపర్యంతమవుతూ వివరించారు. తమపై జరిగిన దాడిని ఇదివరకే తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన బాధితులు, సోమవారం నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం



మొదటి పేజీ తరువాయి

పాలన విజయోత్సవ సంబరాలు –2024 భాగంగా అందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. 9 ఏండ్ల కుటుంబ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకపోయిందని మంత్రి అన్నారు. సుమారు 7 లక్షల కోట్ల అప్పు తెలంగాణ ప్రజలపై బీఆర్ఎస్ ప్రభుత్వం మోపిందన్నారు. కల్లబొల్లి మాటలతో, మాటల గారడీలతో కాలం వెళ్ళబుచ్చింది తప్ప ఏ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వంలో అమలు కాలేదు అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 13 సంవత్సరాల క్రితం శస్త్ర చికిత్సల ధరలు నిర్వహించగా, ఇప్పటివరకు అవే ధరలు ఉండడంతో కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీలో వైద్యం చేయడానికి గత ప్రభుత్వంలో నిరాకరించాన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే శస్త్ర చికిత్సల ధరలను పెంచి ఆరోగ్యశ్రీ కింద రూ 10 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక నానా ఇబ్బందులు పడ్డ, గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయన్నారు డీఎస్సీలో కొత్త టీచర్లు వచ్చారన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెరిగాయని కాస్మెటిక్ ఛార్జీలు పెరిగాయని దీంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వం చేసిన రూ 56 వేల కోట్ల అప్పులను తీర్చిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణలో భూసంస్కరణలు అమలయ్యాయి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయన్నారు.

గత ప్రభుత్వం అమలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలను 11 నెల లలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వానికి దక్కుతున్నారు. రూ. 2లక్షల రుణమాఫీని ఏక కాలంలో అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని, త్వరలో మిగిలిపోయిన రైతులకు కూడా రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలో రైతులకు రైతు భరోసా సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు శాంతికాముకులని గత ప్రభుత్వంలో 960 రోజులు నిరసన దీక్షలు చేపట్టి మల్లన్న సాగర్ భూ బాధితులు శాంతితో పద్ధతిలో నిరసనలు తెలపడం ద్వారా, కోర్టుల ద్వారా ప్రభుత్వం తలవంచి రూ. 12 లక్షల నష్టపరిహారం దక్కించుకున్నారన్నారు. త్వరలో జిల్లాకు ఒక నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## ఆ అలవాటు కాంగ్రెస్‌కు లేదు

- కుట్రలు, కుతంత్రాలు తెలియదు
- వారికి పుట్టుకతో వచ్చిన బుద్ధులు
- వారివి కుట్రపూరిత రాజకీయాలు
- మంత్రి దామోదర రాజనర్సింహ

ఆందోల్, నవంబర్17: కుట్రలు, కుతంత్రాలు కాంగ్రెస్ కు అలవాటు లేదని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం గత 10 ఏళ్లలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రూ. 50 వేల కోట్ల అప్పు తీర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి కనీసం 10 నెలలు కాకుండానే ప్రభుత్వంపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడికి పాల్పడి కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఉచ్చు బిగుసుకుంటుండటంతో కొంతమంది ఢిల్లీకి పోయారని చెప్పారు. ఇవన్నీ కొంతమందికి పుట్టుకతో వచ్చిన బుద్ధులు.. కాంగ్రెస్‌కు ఆ అలవాటు లేదని ఎద్దేవా చేశారు. గూండాయిజాన్ని, రౌడీయిజాన్నీ రూపుమాపాలని, కాంగ్రెస్ కార్యకర్తలందరూ సంఘటితం కావాలని దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

### పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. మరో 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మాసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టులు, 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎంఎన్ ) పోస్టులు, 24 ఫుడ్ ఇన్స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫి కేషన్లు వస్తాయని స్పష్టం చేశారు. విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారం పారదర్శకంగా ఈ పోస్టుల భర్తీ జరుగుతుందన్నారు.

# కేటీఆర్ అరెస్ట్ కథ కంచికి..

- ఢిల్లీకి పోగానే కేసులు ఖతం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కాం గాలికే..
- కలెక్టర్ పై దాడి సూత్రధారి అని తేలినా అంతే..
- కేటీఆర్ ను అరెస్ట్ చేయకపోవడం సర్కార్ చేతగానితనమే
- రాష్ట్రంలో ఆర్ కే బ్రదర్స్ పాలన నడుస్తోంది
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌హాట్‌కామెంట్స్



సంగారెడ్డి, నవంబర్17: ఢిల్లీకి పోంగానే కేసీఆర్‌అరెస్ట్‌కథ కంచికి చేరిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ఆరోపించారు. ఆదివారం ఆయన సంగారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్‌ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌తో సెటిల్ మెంట్‌చేసుకున్నారని, ఆయన అరెస్ట్‌ఇక అంతేనని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ఈ ఫార్ములా, ధరణి స్కాం కేసులన్నీ గాలికే అని ఎద్దేవా చేశారు. లగచర్లలో కలెక్టర్ పై దాడి సూత్రధారి కేటీఆర్ అని తేలినా అరెస్ట్ చేయకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. కేటీఆర్ ను అరెస్ట్ చేయకపోవడం సర్కార్ చేతగానితనమేనని చెప్పారు. రాష్ట్రంలో ఆర్ కే బ్రదర్స్ పాలన నడుస్తోందని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి, రేవంత్ కుటుంబానికి వ్యాపార సంబంధాలున్నయని, దీనిని తాను నిరూపిస్తే, రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. రైతుల సమస్యను పక్కదారి పట్టించేందుకే దాడులు తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు. దాడులతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతోందన్నారు. బీఆర్ఎస్ విధ్వంసకర పార్టీ అని, గ్రూప్%–%1, కానిస్టేబుల్ ఆందోళనలోనూ బీఆర్ఎస్ విధ్వంసం చేయాలనుకున్నదని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ను నిషేధించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పుపై విలేకరుల అడిగిన ప్రశ్నకు బండి స్పందించారు. తాను కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నానని, కేంద్ర మంత్రికి రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాల్లేవని స్పష్టం చేశారు.

# ముగ్గురు పిల్లలు సహా తల్లీ కిడ్నాప్!

**కోడలు, పిల్లలతో జాడలేదని అత్త ఫిర్యాదు**

**ఆటోడ్రైవర్‌పై కుటుంబ సభ్యుల అనుమానం**

**విషయం తెలుసుకొని బెహరన్ దేశం నుంచి వచ్చిన భర్త**

**నెట్వర్క్‌కు దొరకడం లేదని పోలీసుల ఉదాసీనత**

**ఐదు రోజులుగా కనిపించని కుటుంబం**

**కోరుట్లలో వివాహిత కిడ్నాప్ కలకలం**





కిడ్నాప్ చేసిన ఆటో డ్రైవర్

జగిత్యాల : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 22 వార్డుకు చెందిన ఓ వివాహిత తన ముగ్గురు పిల్లల సహా కిడ్నాప్ అయ్యింది. ఆటోడ్రైవర్ నేరెళ్ల మల్లికార్జున్ పై తమకు అనుమానాలు ఉన్నాయని అత్త కేలేటి లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, వారి ఫోన్ నెంబర్లు నెట్వర్క్ కు దూరంగా ఉన్నారని పోలీసులు పేర్కొంటున్నారు. తన భార్యా పిల్లలు అదృశ్యమయ్యారని తెలుసుకుని భర్త కేలేటి రంజిత్ బెహరెన్ దేశం నుంచి కోరుట్లకు వచ్చారు. కాగా, ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఐదు రోజుల క్రితం నేరెళ్ల మల్లికార్జున్ అనే యువకుడు కేలేటి మహితాశ్రీకి మాయమాటలు చెప్పి ఆమెతో ఉన్న ముగ్గురు పిల్లలు విజ్ఞశ్రీ, విగ్నేష్, వేదాన్ష్ తో కనిపించకుండా పోయింది. వీరి కిడ్నాపునకు నేరెళ్ల మల్లికార్జున్ అనే ఓ ఆటోడ్రైవర్ పై తమకు అనుమానాలున్నాయని అత్త ఆ ఫిర్యాదులో పేర్కొంది.

**నా భార్యా పిల్లల కనిపిస్తే చెప్పండి ప్లీజ్.!**

తన భార్య మహితాశ్రీతోపాటు తన ముగ్గురు పిల్లలు విజ్ఞశ్రీ, విఘ్నేష్, వేదాన్ష్ ఐదు రోజుల నుంచి కనిపించడం లేదని, ఎవరికైనా కనిపిస్తే, చెప్పండి ప్లీజ్ అంటూ కేలేటి రంజిత్ వేడుకుంటున్నాడు. తాను బతుకు తెరువు కోసం బెహరెన్ దేశం వెళ్లానని, విషయం తెలుసుకొని, అక్కడి నుంచి ఆఘామేఘాల మీద తిరిగి వచ్చానని చెబుతున్నారు. ఆచూకీ లభిస్తే 8464842401, 8500601232 నెంబర్లకు చెప్పాలని కోరుతున్నాడు.

**పోలీసుల ఉదాసీనతపై విమర్శలు**

వివాహిత తన ముగ్గురు పిల్లలతో సహా కనిపించడం లేదని ఫిర్యాదు చేస్తే పోలీసులు లైట్ తీసుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనిపించకుండా పోయినవారి ఫోన్ సిమ్ కార్డ్ లు నెట్వర్క్ కు దూరంగా ఉన్నాయని.. ట్రేస్‌కావడం లేదని చేతులెత్తేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ఈ కిడ్నాప్ ఉదంతం స్థానికంగా కలకాలం రేపుతుండగా, ఏ నిమిషానికి ఏం జరుగనుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.!

# ఖమ్మం మెడికల్‌కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**ఎంబీబీఎస్‌విద్యార్థికి గుండు కొట్టించిన ప్రొఫెసర్**

**యాంటీ ర్యాగింగ్‌కమిటీ ఇన్‌చార్జి నిర్వాకం**

**విషయాన్ని గోప్యంగా ఉంచిన ప్రిన్సిపాల్**

**ఆలస్యంగా వెలుగులోకి ఘటన**

**ఘటనపై మంత్రి రాజనర్సింహ ఆగ్రహం**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం**



ఖమ్మం, నవంబర్17: ఖమ్మం వైద్య కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఓ విద్యార్థికి ఏకంగా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్చార్జే గుండు కొట్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కళాశాలలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థికి యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్‌చార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రెహ్మాన్ సెలూన్‌కు తీసుకెళ్లి గుండు కొట్టించాడు. దీని సదరు విద్యార్థి ఈనెల 13న ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయగా, డాక్టర్ రెహ్మాన్‌ను యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించారు. ఇది జరిగి నాలుగు రోజులైనా విషయాన్ని డీఎంఈకు చెప్పకుండా కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు గోప్యంగా ఉంచారు. పైగా ఆ విద్యార్థితో ప్రొఫెసర్‌కు అనుకూలంగా లెటర్ రాయించినట్టు సమాచారం. కాగా, ఈ ఘటనపై తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాగింగ్ గురించి తెలిసిన వెంటనే ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుండు కొట్టిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాగింగ్ పేరిట భవిష్యత్తు పాడుచేసుకోవద్దని విద్యార్థులకు మంత్రి సూచించారు. పోలీస్ శాఖ సహకారం తీసుకుని అన్ని కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

**అసలేం జరిగిందంటే?**

ములుగుకు చెందిన విద్యార్థి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే అతను చైనా వాళ్ల మాదిరిగా వింతగా కటింగ్ చేయించుకుని తరగతులకు హాజరవుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన సీనియర్ విద్యార్థులు అతన్ని మందలించారు. ఉన్నతమైన విద్యను చదువుతున్నామని, ఇలా హెయిర్ కట్ చేయించుకోవడం మంచిది కాదని చెప్పారు. దీంతో అతను సెలూన్ షాపునకు వెళ్లి హెయిర్ ట్రిమ్ చేయించుకుని వచ్చాడు. అది చూసిన తోటి విద్యార్థులు హేళన చేయగా, అతడు మరోసారి కటింగ్ చేయించుకున్నాడు. అయినా బాగాలేదని పలువురు గేలి చేశారు. ఈ విషయం కాస్తా యాంటీ ర్యాగింగ్ కమిటీ ఇన్‌చార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రెహ్మాన్ కు తెలిసింది. విద్యార్థికి అండగా ఉండాల్సిందిపోయి, తానే అతడిని వెంటపెట్టుకొని సెలూన్కు వెళ్లి గుండు కొట్టించాడు. మనస్తాపం చెందిన యువకుడు విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాడు. బాయ్స్ హాస్టల్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆఫీసర్‌గా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసరే విద్యార్థికి గుండు కొట్టించడంపై మండిపడ్డారు. అనంతరం అతడిని కళాశాల యాజమాన్యం విధుల నుంచి తొలగించింది. అలాగే ఘటనను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ దృష్టికి తీసికెళ్లి, విచారణకు ఫోర్‌మెన్ కమిటీ నియమించారు.

# వామ్మో పెద్దపులి

**ఆదిలాబాద్‌జిల్లా ఉట్నూర్‌లో పులి సంచారం**

**వీడియోలు చిత్రీకరించిన వాహనాదారులు**

**15 రోజుల్లో 8 పశువులపై దాడి**

**భయాందోళనలో ప్రజలు**



ఉట్నూర్ : ఆదిలాబాద్‌జిల్లా ఉట్నూర్‌మండలంలో పులి సంచారం భయపెడుతున్నది. ఉట్నూర్ పరిసర గ్రామాల్లో ఆదివారం పులి సంచరించి ఎద్దులపై దాడి చేసింది. గంగపూర్ గ్రామ పంచాయతీ వంకతుమ్మ గ్రామ శివారులో ఎద్దు పై దాడిచేసి గాయపర్చింది. చాందూరి గ్రామపంచాయతీలోని రాజులుగూడలో ఆనంద్ రావుకు చెందిన ఎద్దుపై దాడి చేసింది. అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై రంగంలోకి దిగారు. పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు గుర్తించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ కూడా పెద్దపులి సంచరిస్తున్న ప్రాంతంలో వెళ్లొద్దని సూచించారు. కాగా, ఆదివారం సాయంత్రం లాల్‌టేక్డి వద్ద వాహనదారులకు పులి కనిపించింది. దీంతో పలువురు వీడియోలు చిత్రీకరించారు. 15 రోజులుగా రెండు జిల్లాల్లో పులి సంచరిస్తున్నట్టుగా స్థానికులు చెబుతున్నారు. 15 రోజుల్లో పులి 8 పశువులను చంపి తిన్నదని తెలుస్తున్నది. ఉట్నూర్‌మండల ప్రజలను ఇప్పటికే అధికారులు అలర్ట్‌చేశారు.

# రియల్‌ఎస్టేట్‌చేస్తే ప్లాట్‌కొంటావా?

**ఎందుకీ బీజేపీ బస డ్రామాలు**

**ఈగల, దోమల మందు స్ప్రే చేసుకొని బసనా?**

**మూడు నెలలు అక్కడ ఉంటే తెలుస్తుంది పరిస్థితి!**

**మూసీని ఆపేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్‌కుట్రలు**

**మాది బుల్డోజర్ పాలన కాదు.. అది యూపీలో..**

**టీపీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్‌గౌడ్‌ఫైర్**



హైదరాబాద్, నవంబర్17: కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. తమది బుల్డోజర్ పాలన కాదని అన్నారు. యూపీలో కొనసాగుతున్న యోగి ఆదిత్యనాథ్ పాలనే.. బుల్డోజర్ పాలన అని అని ఆరోపించారు. నిజాం కాలంలో మూసీ బోర్డు కూడా ఉండేదని గుర్తుచేశారు. లగచర్ల దాడిలో కేటీఆర్ ఉన్నాడని స్పష్టమైంది.. కాబట్టే డైవర్ట్ చేయడానికి కిషన్ రెడ్డి బస చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము అక్కడ రియల్ ఎస్టేట్ చేస్తే నువ్వు.. ప్లాట్ కొనుక్కుంటావా కిషన్ రెడ్డి అని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ బస కార్యక్రమం మొత్తం డ్రామా అని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు ఆపేందుకే బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి ఫోకస్ మొత్తం ఫొటో షూట్ మీదే ఉందని ఎద్దేవా చేశారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల మందు, ఈగల మందు కొట్టారంటేనే తెలుస్తుందని అక్కడ పరిస్థితి ఎలా ఉందో అని అన్నారు. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయని చెప్పారు. గుజరాత్‌కు తెలంగాణ పోటీ వస్తుందనే బీజేపీ నాయకులు భయపడుతున్నారు. మన రాష్ట్రం అభివృద్ధి కావొద్దనేదే బీజేపీ నేతల ఉద్దేశం అని విమర్శించారు. గుజరాత్‌గులాంలా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌గ్రాఫ్‌పడిన ప్రతీసారి కిషన్‌రెడ్డి బయటకు వస్తారని, ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నిస్తారని అన్నారు. ఒక్క రోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారో చెప్పండి? అని ప్రశ్నించారు. ఎవరికి అన్యాయం జరుగకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం అని వ్యాఖ్యానించారు. మూసీ పక్కన మూడు నెలల బస చేయండి అని మా సీఎం సవాల్ విసిరారు. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి అని సవాల్ విసిరారు. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు.

# భయం వద్దు.. బీజేపీ ఉంది మీకు

మొదటి పేజీ తరువాయి



చెప్పారు. మీకు బీజేపీ అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ తప్పిదాలు.. వైఫల్యాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీలో శనివారం బస్తీనిద్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున న్యూ మారుతి నగర్, సత్యనగర్, ఫణిగిరి కాలనీల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీల వాసులందరికీ ధైర్యంగా ఉండాలని.. మీకు మేము అండగా ఉన్నామని చెప్పడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫణిగిరి కాలనీ సాయిబాబా గుడి ఆవరణలో మూసీ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. మూసీ నది సుందరీకరణ పేరుతో పేద ప్రజలను మూడు నెలల నుంచి నిద్రాహారాలు లేకుండా చేసిందని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఇల్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారికి హామీ ఇస్తే అభివృద్ధికి అందరం సహకరిస్తామని చెప్పారు. ప్రజలు ఇండ్లు కోల్పోతామని ఆవేదనతో బ్రేన్ స్టాక్, హార్ట్ స్ట్రోక్.. పలు వ్యాధుల బారిన పడి ఉన్నారని అలాంటి బాధిత కుటుంబాలకు బీజేపీ అండగా ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పరివాహకం అంటే చైతన్యపురి డివిజన్ ఒకటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపిస్తుందని వివరించారు. ఇక్కడ గజం ధర రూ.లక్షలు పలకడం వలన ప్రభుత్వం వీటిపై ఎక్కువగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు ఏమాత్రం అవగాహన లేదని తల ఒక మాట మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

# గజ్వేల్ కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలు?

**పెత్తనం చెలాయిస్తున్న కొత్త నాయకత్వం**

**విభేదాలతో సామాన్య కార్యకర్తలు సతమతం**

**పాత కాంగ్రెస్ కార్యకర్తల అసహనం**






గజ్వేల్, నవంబర్17: అధికారం లేనప్పటికీ గత పదేండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి పార్టీ కోసమే పనిచేసిన కార్యకర్తలు ప్రస్తుతం ఆ పార్టీలో స్థానం లేకుండా పార్టీలో కొత్తగా చేరిన వారే పెత్తనం చెలాయిస్తుండడంతో నాయకత్వంపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు విభేదాలతో సామాన్య కార్యకర్తలు సతమతమవుతున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తూముకుంట నర్సారెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ తో రెండు సార్లు పోటీపడి ఓడిపోయారు. 2019లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వంటేరు ప్రతాపరెడ్డి కేసీఆర్‌తో తలపడి ఓడిపోయారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఉద్యమ నేత కేసిఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేయడం గెలవడం రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుండి కేసీఆర్ గెలిచినప్పటికీ రాష్ట్రంలో అధికారం కోల్పోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్, ఈటెల రాజేందర్ ,నర్సారెడ్డి ల మధ్య గట్టి త్రిముఖ పోటీ ఏర్పడింది. ఎప్పటిలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 35 వేల ఓట్లు పోలయ్యాయి. ఇక కేసీఆర్, ఈటెల రాజేందర్ మధ్య నువ్వా నేనా అనే ఉత్కంఠతతో కేసీఆర్‌విజయం సాధించారు. కేసీఆర్‌గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికారంలో లేకపోవడంతో బీఆర్‌ఎస్ లో ఉన్న కొంతమంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అధికారం లేకపోయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను కాదని కొత్తగా ఇతర పార్టీ నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అధికార కాంగ్రెస్ పార్టీలో పెత్తనం చెలాయించడంతో స్థానిక పాత కాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలో గ్రూపు విభేదాలు తలెత్తడంతో ఏ నాయకుడి మద్దతు తో పని చేయాలో అర్థం కాక సతమతమవుతున్న నలిగిపోతున్నామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, ములుగు మండలంలో గ్రూపులుగా పనిచేస్తున్నారు. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ బాధ్యతలు వారికే సీఎం రేవంత్ రెడ్డి అప్పజెప్పడంతో గజ్వేల్ నియోజకవర్గ బాధ్యతలు నర్సారెడ్డి నిర్వర్తిస్తున్నారు. నామినేటెడ్ పదవులు ఆశించి పదవులు రాకపోవడంతో కొంతమంది నాయకులు నర్సారెడ్డి తో విభేదించి మరో వర్గంగా చెలామణి అవుతున్నారు. మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో సన్నిహిత్యం పెంచుకుంటున్నారు. నాయకులు కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న నర్సారెడ్డితోనే చర్చించుకుని సమస్యను పరిష్కరించుకోవాలని మైనంపల్లి హనుమంతరావు నాయకులతో చెబుతున్నట్లు సమాచారం. ఏదిది ఏమైనాప్పటికీ నర్సారెడ్డిని నమ్ముకొని పనిచేస్తున్న వారికి ఆయన పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారని కార్యకర్తలు అంటున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చి పార్టీలో విభేదాలు సృష్టిస్తున్న వారిని చూసి కొత్తగా చేరాలనుకునే వారు మాత్రం పార్టీ వైపు మొగ్గు చూపడం లేదని నియోజకవర్గంలో గుసగుసలు వినపడుతున్నాయి.

# హైదరాబాద్ జర్నలిస్టుకు ఒడిశా ప్రభుత్వ అవార్డు

హైదరాబాద్, నవంబర్17: హైదరాబాద్‌కు చెందిన సీనియర్‌జర్నలిస్టు షేక్‌ఇస్లాముద్దీన్ (మరో కురుక్షేత్రం న్యూస్)ను ఒడిశా రాష్ట్రం అవార్డుతో సత్కరించింది. నేషనల్ ప్రెస్ డేను పురస్కరించుకుని శనివారం రాత్రి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు, (ఎన్‌జేడబ్ల్యూబీ) దూరదర్శన్ కేంద్రం, ఎఐఆర్, రీజనల్ ఔట్‌రీచ్ బోర్డ్, ఫీల్డ్ ఔట్రీచ్ బోర్డ్, అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేశ్ పూజారి అవార్డులు అందజేసి సత్కరించారు. ఇస్లాముద్దీన్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన ఏడుగురిని ఎంపిక చేసి, అవార్డులు అందజేశారు.

వారధి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్



## వైభవంగా అంజనేయ మహా పడిపూజ మహోత్సవం

**వారధి న్యూస్, పెబ్బేరు :** పెబ్బేరు పట్టణం లో పదవిరమణ పొందినఅధ్యాపకులు రంగారెడ్డి కుమారుడు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి కార్తీకం మాసం పురస్కరించుకొని శ్రీ ఆంజనేయ స్వామి మాలధారణ తొ కఠినమైన దీక్షను ప్రారంభించారు. దీక్షలో భక్తి తో హనుమాను మహా పడిపూజ కార్యక్రమాని మాస్టర్ మైండ్స్ హై స్కూల్లో నిర్వహించారు. మిట్ట హనుమాన్ దేవాలయం నుంచి మాస్టర్ మైండ్స్ స్కూల్ ఆవరణం వరకు ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా తీసుకొచ్చి స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన హనుమంతుని మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హనుమంతునికి అభిషేకాలు, అష్టోత్రాలతో ప్రత్యేక పూజలు చేసినా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



## డిజిటల్ మీడియా ప్రజల పక్షాన నిలబడాలి

- ప్రజల్లో ఉమ్మడి రాజకీయ చైతన్యాన్ని పెంచాలి
- డీఎంజేయూ ఆవిర్భావ సభలో ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి
- మహబూబాబాద్ లో ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ

**వారధి న్యూస్, హైదరాబాద్ :** డిజిటల్ మీడియా ప్రజల పక్షాన నిలబడి పేద ప్రజల బతుకు జీవితాలను వెలికి తీయాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుప్రభ కాన్ఫరెన్స్ హాల్లో డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ జెండా ఆవిష్కరణ ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి చేయగా అనంతరం ఆవిర్భావ సభ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి,కరుణాకర్ రెడ్డి లు మాట్లాడుతూ... మీడియా అంటే గుత్తాధిపత్యం లో నడుస్తున్న వ్యవస్థ అని దానికి భిన్నంగా సోషల్ మీడియా కామన్ మ్యాన్ సామాన్యుల జీవితాలను చూపించాలన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో డిజిటల్ మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. జర్నలిజంకి కేంద్ర బిందువు విమర్శాత్మకమైనటువంటి ఆలోచనే. పేదోడి గొంతుకగా డిజిటల్ మీడియా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానుకోట సీనియర్ జర్నలిస్టు కల్లూరి ప్రభాకర్,యూనియన్ వ్యవస్థాపకులు ఎంపెల్లి ముత్తేష్, జాతీయ గౌరవాధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్,జాతీయ నేత చందా శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి చెన్నయ్య,కేతోజు వెంకటాచారి, మంద వేణుగోపాల్,రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ణ కుమార్,గుడాల సునీల్ చంద్ర, రాష్ట్ర నాయకులు యార సాంబయ్య,స్థానిక నాయకులు లక్ష్మయ్య, అమీర్,యాకాంతం,కిషన్ రావు, శ్రీనివాస్,నరేందర్ తోపాటు ఆయా జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.



## బోయిన్పల్లిలో భారీగా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్

- నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారుచేస్తున్న 8 మంది అరెస్టు
- 1500 వందల కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ని సీజ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్పల్లి లో గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఉత్పత్తులు తయారుచేసి విక్రయాలు జరుపుతున్న ముఠా ఆట కట్టించిన నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు. నకిలీ అల్లం పేస్టును తయారు చేస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకొని, 1500 కేజీ ల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తో పాటు సామాగ్రిని సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. నకిలీ వెల్లి పేస్ట్ విలువ రూ.4,50,000 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంతంలో ఒక ఇంట్లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారని విశ్వాసనియా సమాచారం అందుకున్న నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ఇంట్లో సోదాలు నిర్వహించరు. ఈ సోదాలలో 1500 కిలోల నకిలీ అల్లం ని గుర్తుంచారు. ఈ నకిలీ అల్లం తయారు చేయడానికి సింథటిక్ కెమికల్స్ వేసి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ని అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు. 8 మందిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు. నకిలీ అల్లం పేస్టు తయారు చేస్తున్న ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిపిన పోలీస్‌లు. నకిలీ అల్లం పేస్టు తయారు చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని బోయిన్పల్లి పోలీసులు తెలిపారు.

# బ్యాగ్ బరువు తగ్గేదెప్పుడు?



(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర శాఖ అధ్యయనం ప్రకారం 70 శాతం మంది విద్యార్థులు పుస్తకాల బరువుతో అనారోగ్యం పాలవు తున్నారు. కండరాలు. మోకాళ్లపై.ఒత్తిడి పడుతుంది 22 శాతం మందికి వెన్ను నొప్పి మొదలవుతుంది. అతి చిన్న వయసులోనే నీరసం భుజాలు వంగిపోవడం సర్వసాధా రణమైంది. 80 శాతం మందికి 7 గంటల నిద్ర కరువై దీంతో తరగతి గదిలో చురుకుదనం బహుళ అంతస్తు భవనాల్లోప్రైవేట్ స్కూల్లో ఉంటున్నాయి. బరువు వేసుకొని మెట్లు ఎక్కడంతో అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి.పుస్తకాల బరువుపై కేంద్ర విద్యా శాఖ ఐదేళ్ల క్రితమే హెచ్చరించింది చిన్నపిల్లల బరువులో 10 శాతమే పుస్తకాల బరువు ఉండాలండి. ఇలాంటి పరిస్థితి మరి దేశంలోనూ లేదని బరువులపై అధ్యయనం చేసిన యశ్పాల్ కమిటీ చెప్పింది.అధిక బరువు లు కండరాల పైన ఒత్తిడి పడి భవిష్యత్తులో దీర్ఘకాల సమస్యల ఎదురవుతున్నాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి డిజిటల్ బోధన మేలని సూచించాయి. అవేవీ పట్టించుకున్నట్లు లేదు. కోవిడ్ తర్వాత ప్రపంచం మొత్తం డిజిటల్ విద్యా వైపు మల్లుతున్న మనం ఆ దిశగా అడుగు వేయడం లేదు. మార్కుల కోసం గంటల కొద్దీ చదివించే ప్రైవేట్ స్కూళ్లనుకట్టడి చేసే దిక్కులేదు.

బరువు మోతాదు ఇది (కేంద్ర విద్యాశాఖ ఆదర్శాల ప్రకారం)

| తరగతి | ఉండాల్సిన బరువు (కిలోల) | ఉన్న బరువు (కిలోలు) |
|---|---|---|
| 2వా క్లాస్ | 1.5 | 9 |
| 3-5 క్లాసులు | 8 | 12 |
| 5-9 క్లాసులు | 4.5 | 14 |
| 10 వ క్లాస్ | 5 | 17 |

### మానసిక ఉల్లాసం ముఖ్యం

చదువుతోపాటు విద్యార్థులకు మానసిక ఉల్లాసం పెంచాలి. అప్పుడే ఆలోచన శక్తి వస్తుంది. ప్రభుత్వ స్కూళ్లలో తక్కువ పుస్తకాలతో బోధన ఉంటుంది ప్రైవేట్ స్కూల్లో ఇస్తానుసారంపుస్తకాలు సిఫార్సు చేస్తు న్నాయి. ఇలా చెబితేనే మంచి విద్యని తల్లిదండ్రులు నమ్ముతున్నారు. వారి ఆలోచన విధానంలో మారాలి.

– ప్రభుత్వ ఉపాధ్యాయుడు



### భుజాలు నొప్పిగా ఉంటాయి

రోజు 40 పుస్తకాలను స్కూలుకు తీసుకెళ్లాల్సి వస్తుంది పాఠ్యపుస్తకాలు.వర్క్ బుక్స్. వర్క్ షీట్స్. నోట్ బుక్ ఉంటాయి లంచ్ బాక్స్ నీళ్ల బాటిళ్లు అన్ని బ్యాగులో ఉంటాయి మూడంతస్తుల పైకి బరువు వేసుకొని ఎక్కాలి.భుజాలు చాలా నొప్పిగా ఉంటాయి.

– స్కూల్ విద్యార్థి

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలంలో ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని నందిగామ గ్రా మానికి చెందిన దోనూర్ రాములమ్మ(80) అనారో గ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, వార్డ్ మెంబర్ ఎల్లయ్య, రాజు, జంగయ్య, స్వామి, బాల్ చెన్నయ్య గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన ఒక చారిత్రాత్మక నిర్ణయం

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి



**వారధి న్యూస్, షాద్ నగర్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..



## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఇందిరమ్మ పథకంలో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
- దళితుల వాడల్లో సిసి రోడ్లు అభివృద్ధిని తక్షణమేనిధులు మంజూరు చేయాలి
- కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బతిని రాజు

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇందిరమ్మ పథకంలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని, దళితుల వాడల్లో సిసి రోడ్లు అభివృద్ధికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బతిని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో కెవిపిఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాయకులు సంజీవ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బతిని రాజు మాట్లాడుతూ.. అలాగే దళిత బంధు పథకం బదులు అంబేద్కర్ అభయాహస్తం అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని , ఆరు గ్యారెంటీలో పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాపాలన పైన దృష్టి పెట్టి దళితులు ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, లేని ఎడల ప్రజల్ని దళితుల్ని సమీకరించి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సంజీవ్ ,సాయి, మల్లేష్, రాముడు, శివ తదితరులు పాల్గొన్నారు.



## పట్టించుకోని అధికారులు స్పందించని ప్రభుత్వం

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం ఐలాపూర్ షెడ్యూల్డ్ తెగ గ్రామపంచాయితీ రోడ్డు విషయంలో ములుగు జిల్లా కలెక్టర్. ఎంఎల్ఎ. ఎస్ సి.డి ఎఫ్ ఓ.ఆర్ బి డి ఈ. ఏటూరు నాగారం పి ఓ గ్రామానికి రావాలి. రోడ్డు విషయంలో స్పష్టత ఇవ్వాలి గ్రామస్తులతో చర్చ నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. గ్రామంలోని పెద్దమనుషులు సమావేశమై మాజీ సర్పంచ్ మల్లెల లక్షుమయ్య మీడియాతో మాట్లాడుతూ మా గ్రామానికి తార్ రోడ్డు నిర్మించాలని 60 సంవత్సరాల నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తున్నాము కానీ ఆ రోజు నుండి ఈ రోజు వరకు మా గూడెం ఆదివాసి ప్రజల గోడు వినే నాదుడే కరువైనారు. ఎన్నికలు రాగానే వివిధ పార్టీల రాజకీయ నాయకులు మా గ్రామానికి వచ్చి మేము అధికారం లోనికి రాగానే మీ గూడెం మౌలిక సమస్యలను పరిస్కారం చేస్తామని చెప్పి మా గుడెం ప్రజల ఓట్లు గుద్దించుకొని గద్దెలెక్కి రాజభోగమేలుతు మా గ్రామానికి రోడ్డు విషయాన్ని మరిచిపోవటం మమ్ములను కలచి వేస్తుంది. రాజ్యాలు మారిన రాజులు మారిన మా గ్రామానికి రోడ్డు రాదని తెలుసుకున్నా ఐలాపూర్ గ్రామ పెద్దలు సమావేశమై మనమే మారాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన కుల గణ సర్వేను బహిస్కరించి 10 రోజులు గడుస్తున్నా స్పందించని అధికారులకు రాజకీయ ప్రభుత్వ అధికారులకు సరైన బుద్ధి చెప్పాలని అధికారులు స్పందించే వరకు ఉద్యమాన్ని బలోపేతం చేసి తిరుతామని డిమాండ్ చేస్తున్నామని అదేవిదంగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందిం చకుంటే మండలం, జిల్లా ముఖ్య కేంద్రాలను ముట్టడి స్తాము అవసరమైతే అమరాణ నిరాహార దీక్షలు చే స్తూ ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వా న్ని డిమాండు చేస్తున్నాము. ఈ సమావేశం లో ఆదివాసి కోయకుల పెద్దమనుషులు పటేల్ మల్లెల నాగయ్యా, సుధాకర్, రామచంద్రయ్య బాలయ్య, మల్లేష్, దొర వెంకటయ్యా, లక్షుమయ్యా, సమ్మయ్య, నర్సయ్యా. యూత్ -సమ్మయ్య సదానందం యాద గిరి, నాగేష్ రాంబాబు, కాంతారావు, లింగయ్యా, లచ్చం పెసా కమిటీ అటవీ హక్కుల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండలంలో కుచ్చర్కల్ గ్రామానికి చెందిన కీ"శే. లింగంపల్లి సతీష్ కూతురు వైష్ణవి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, నర్సింహులు, మాజీ సర్పంచ్ గిరి, చెన్నయ్య, రవి, రాఘవేందర్, సందీప్, బాలు, నరేంద్ర, సంగీత్, నరేష్, అంజి, భారస పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షా కేంద్రాల సందర్శన

- ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లాలో గ్రూప్-3 పరీక్షల సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు, విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఎస్పీ జానకి, ఐపీఎస్ భద్రతపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు గ్రూప్ 3 పరీక్షా కేంద్రం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలను అడిషనల్ ఎస్పీ రాములుతో కలిసి పరిశీలించారు.



# ప్రశాంత వాతావరణంలో గ్రూప్- 3 పరీక్ష

- పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**వారధి న్యూస్ : మెదక్ బ్యూరో :** జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలైన గ్రూప్ - 3 పరీక్ష కేంద్రాలను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, 163బిఏన్ఎన్ఎన్(144సెక్షన్) అమలు జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించామని అన్నారు. జిల్లా ఎస్పీ .ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మెదక్ పట్టణంలోని మరియు మంబోజీపల్లి లోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.




# రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

- అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు



వారధి న్యూస్, పెబ్బేరు: వరి కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం పెబ్బేరు మండలంలో పర్యటించి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, సి.యం.ఆర్. బియ్యం ఎఫ్.సి. ఐ. కి సకాలంలో అందించేందుకు చర్యలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సప్తగిరి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్. సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం త్వరగా ఇచ్చేందుకు మిల్లింగ్ సమయం పెంచాలనితెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుండి లారీల్లో వస్తున్న వరి ధాన్యాన్ని త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు రంగాపూర్ పి. ఏ.సి.ఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశిలించారు.



# జోరుగా సాగుతున్న కురుమూర్తి జాతర

- 15 రోజుల నుంచి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**వారధి న్యూస్, ఆత్మకూర్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పేరుగాంచిన జాతర శ్రీ కురుమూర్తి జాతర. పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవస్థానం. ఆదివారం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు. లిచారిత్రక నేపథ్యం.లిఉ మ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండలం అమ్మాపురం గ్రామ సమీపంలో ఏడుకొండల నడుమ స్వయంభులక్ష్మి సమేతంగా వెలిసిన పేదల తిరుపతిగా పేరుగాంచిన దేవస్థానం శ్రీ కురుమూర్తి దేవస్థానం. ఈ దేవస్థానం సా.శ.1268 లో ముక్కరి వంశ మూలపురుషుడు గోపాలరాయుడు ఈ దేవాలయం నేర్పించాడు. 1350లో చంద్రారెడ్డి ఇటి దేవాలయం అభివృద్ధిపరిచాడు .సోమ భూపాలరావు కొండపైకి మెట్ల మీద నిర్మించి ప్రతి సంవత్సరం జాతర ఏర్పాటు చేశారు. 1966 లో ఈ దేవాలయం దేవస్థాన శాఖలో విలీనం చేయబడినది. పూర్వము ఈ ప్రదేశంలో వెంకటేశ్వర స్వామి కుబేరుని అపులు తీర్చలేక తన సతీమణి పద్మావతి తో కలిసి ఇక్కడి వెంకటగిరి కొండల్లో కాంచన గుహలో సేదతీరినట్లు అర్చకులు తెలుపుతారు.కావున దీని తిరుపతికి మరో తిరుపతిగా పేదల తిరుపతిగా పేరుగాంచినది. వెంకటేశ్వర స్వామిని ప్రతిరూపకంగా కురుమూర్తి స్వామిగా ఇక్కడ పేర్కొని పూజిస్తారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బ్రహ్మోత్సవాలు నెల రోజులు పాటు జరుగుతాయి వాటిలో ప్రధానమైన ఘట్టాలు 'అలంకరణ మహోత్సవం" 'ఉద్దాల మహోత్సవం", అలంకరణను స్వామివారి ఆభరణాలు ఆత్మకూరు ఎస్బిఐ బ్యాంకులో భద్రపరిచిన వాటిని ఊరేగింపుగా తీసుకొని వచ్చి స్వామికి అలంకరించి నెల రోజులు పాటు అలంకరిస్తారు.ఉద్దాల మహోత్సవం స్వామి వారి పాదకలను (ఉద్దాలు) అని అంటారు. వీటిని వడ్డేమాన్ గ్రామస్తులు దళితులు నియమనిష్ఠలతో వీటిని తయారు చేస్తారు .వీటిని ఊరేగింపుగా స్వామివారి చెంతకు తీసుకురావడాన్ని ఉద్దాల మహోత్సవం అంటారు.





# సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా ఎన్నికైన వై.శ్రీనివాస్ రెడ్డి

- మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు
- కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్, తిరుపతికి భద్రాచలానికి విజయవాడకు హైదరాబాదుకు నూతన రైళ్ల కోసం కృషి

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సికింద్రాబాద్ డివిజన్ కమిటీ మెంబర్ గా కొత్తగూడెం కు చెందిన కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వం తరఫుననామినేటెడ్ పదవి దక్కింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి రైల్వే బోర్డు మెంబర్ గా నామినేట్ చేసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే లైన్ తో పాటు రైల్వే జంక్షన్ ఏర్పాటుకు ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన దక్షిణయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంకు రైల్వే లైను అదేవిధంగా తిరుపతికి కొత్తగూడెం నుండి ప్రత్యేక రైలు, కరోనా సందర్భంగా నిలిపివేసిన కొత్తగూడెం నుండి విజయవాడకు వెళ్లే రైలు దాంతో పాటుగా కొత్తగూడెం నుంచి కొల్లాపూర్ ఎక్స్ప్రెస్ తదితర రైళ్ళను పునరుద్ధరణ చేయాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు త్వరలోనే కలిసి



విజ్ఞప్తి చేయనున్నట్లు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇది ఇలా ఉండగా సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతరపెద్దలు శ్రేయోభిలాషులు అభినందించారు.



# దిశ రైల్వే కమిటీ సభ్యులుగా నియామకం

- దిశ సభ్యులుగా అందెల ఆనంద్ రావు, వందనపు స్వప్న
- రైల్వే కమిటీ సభ్యులుగా వై.శ్రీనివాస్ రెడ్డి

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సభ్యులుగా ఏ.ఆనంద్ రావు, వి.స్వప్న, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. సందర్భంగా ఆదివారం కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించే దిశా కమిటీలో జిల్లాలో రైల్వే అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేసే కమిటీలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులుగా ఎన్నిక అవకాశం దక్కిందన్నారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి కృషి వల్ల తమను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నియమించి ఈ మేరకు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కమిటీ చైర్మన్ ఎంపి ఆధ్వర్యంలో పనిచేస్తుందని జిల్లాలో కేంద్ర పథకాల అమలుకు తన వంతు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈజీఎస్, ఎన్ఆర్ఎల్ఎం, పీఎంజీఎస్వై, దీన్దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన జాతీయ సామాజిక భద్రత పథకం, పీఎం ఆవాస్ యోజన, పీఏంఏఎ వై గ్రామీణ్, స్వచ్ఛ భారత్ మిషన్(అర్బన్), స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ఎన్ఆర్డీడబ్ల్యూపీ, పీఎంకేఎస్వై, డిజిటల్ ఇండియా భూమి రికార్డుల కంప్యూటరీకరణ (ఎన్ఎల్ఆర్ఎంపీ) దీన్దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, డీడీయూజీజేవై- ఐపీడీఎస్, ఎన్ఆర్యూఎం, అమృత్, ఉదయ్, ఎన్హెచ్ఎం, సర్వశిక్ష అభియాన్, ఐసీడీఎస్, పీఎంయువై, జల్మార్గ వికాస్ ప్రాజెక్టు, ప్రధానమంత్రి కౌశల్ వికాస్యోజన తదితర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పలు పథకాలు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్నాయని వీటినుంచి జిల్లాకు ఎక్కువ నిధుల కేటాయింపు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తామన్నారు. తమను గుర్తించి తమపై నమ్మకంతో ఈ పదవులు దక్కేలా చేసిన ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



# గ్రూప్-3 పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ పాటిల్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** కొత్తగూడెం ఎస్సార్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆదివారం జరిగిన గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన చెప్పారు.అభ్యర్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు గ్రూప్-3 పరీక్షా సరళని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించి అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# ఏఎస్ఐ, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ల ఔదార్యం



**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్-3 పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని .. శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రం లో పంపించి మహిళా పోలీస్ లతో మంచినీటిని అందించారు. ఇంకో అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చడం జరిగింది. ఒక్క క్షణం ఆలస్యం అయిన ఆ అభ్యర్తులు పరీక్ష రాసే అవకాశం కోల్పోయెవారూ. పరీక్షా కేంద్రం లోపలి వెళ్ళిన ఒక నిమిషం తేడాతో అధికారులు గేట్లు మూసివేయడం జరిగింది. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పోలీస్ లు అంటేనే కాఠిన్యం అంటారు.. కాని వారిలో కాఠిన్యం మాటున కరుణ దాగి ఉంటుందని ఈ ఘటన కళ్లకు కట్టింది. వీరి ఇరువురి సేవలు ప్రశంసనీయమైనవనీ పలువురు అభిప్రాయపడ్డారు.



# విశ్వహిందూ పరిషత్-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదానం

**వారధి న్యూస్, వనపర్తి :** వనపర్తి జిల్లా వివేకానంద చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా రక్తదానం చేసి, మానవత్వం మరియు దేశభక్తిని చాటుకున్నారు.

**యువశక్తి ఫౌండేషన్ కీలక పాత్ర**

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు ముందుండి భాగస్వామ్యం వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ, 500 సంవత్సరాల కాలానికి ప్రతీకగా నిలిచిన అయోధ్య రామ మందిర నిర్మాణం మనందరి కలసి సాధన అని పేర్కొన్నారు. రామ మందిర కోసం త్యాగాలు చేసిన స్వయం సేవకులను స్మరించుకుంటూ, వారికి నివాళులర్పించేందుకు "హుతాత్మతా దివాస్" సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, యువశక్తి ఫౌండేషన్ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, హిందూ సంఘాల ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
FEATURES ముచ్చట

# గాలిని శుభ్రపరిచే బెస్ట్ ఇండోర్ ప్లాంట్స్



దేశంలో చలికాలం ప్రారంభం అయింది. అయితే దీనితో పాటు వాయు కాలుష్యం కూడా పెరుగుతోంది. విషపూరితమైన గాలి కారణంగా.. అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం కూడా పెరిగింది. ఢిల్లీ సహా అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత తక్కువగా ఉన్న దృష్ట్యా.. ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ తో తీసుకునే చర్యలతో పాటు ఇంట్లో కూడా కొన్ని రకాల చర్యలు తీసుకోవడం వాతావరణానికి, ఆరోగ్యానికి మంచిది. గాలి నాణ్యతను పెంచడానికి.. వాయు కాలుష్య సమస్యను పరిష్కరించడానికి ఎయిర్ ప్యూరిఫైయర్ ఒక బెస్ట్ ఎంపిక. ఇంటిలో లేదా చుట్టుపక్కల కొన్ని ప్రత్యేక మొక్కలను నాటవచ్చు. మొక్కలు గాలిని శుద్ధి చేయడంలో సహాయపడతాయి. నాసా పరిశోధనలో కొన్ని ఇంట్లో ఉండే మొక్కలు గాలిలో ఉండే విషపదార్థాలను పీల్చుకోగలవని కనుగొంది. హెల్త్‌లైన్ ప్రకారం చెట్లను పెంచడం వలన గాలి నాణ్యతను కొద్దిగా మెరుగుపరుస్తుంది. అయితే చెట్లు ఎయిర్ ప్యూరిఫైయర్‌లకు పూర్తి ప్రత్యామ్నాయం కాదు. ఈ రోజు గాలిని కొంతవరకు శుభ్రపరచగల కొన్ని రకాల మొక్కల గురించి తెలుసుకుందాం.. స్పైడర్ ప్లాంట్: ఇది ఒక ఇండో ప్లాంట్. స్పైడర్ ప్లాంట్ గాలిలో ఉండే టాక్సిన్స్‌ను గ్రహిస్తుంది. ఇది ఇంట్లో ఆక్సిజన్ కొరతను తొలగించడంలో సహాయపడుతుంది. దీనిని రిబ్బన్ ప్లాంట్ లేదా ఎయిర్ ప్లాంట్ అని కూడా అంటారు. ఈ మొక్కను చాలా సులభంగా పెంచుకోవచ్చు. బెడ్ రూమ్ లేదా గదిలో పెంచుకోవచ్చు. స్నేక్ ప్లాంట్: ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వలన గాలిలో హానికరమైన కణాలను ఫిల్టర్ చేయడంలో సహాయపడుతుంది. స్నేక్ ప్లాంట్‌కు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించే శక్తి ఉంది. ఇది ఇంట్లో స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. కలబంద మొక్క: అలోవెరా మొక్క చర్మానికి, ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు గాలిని శుద్ధి చేయడానికి కూడా పనిచేస్తుంది. ఇంటి ఆవరణలో నాటడం ద్వారా ఇంటి గాలిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. అలోవెరా బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి హానికరమైన కణాలను ఫిల్టర్ చేయడంలో సహాయపడుతుంది. వెదురు తాటి లేదా బాంబు ప్లాంట్: ఇది కూడా ఇండోర్ ప్లాంట్. ఇంట్లో ఈ వెదురు తాటి మొక్కను పెంచుకోవచ్చు. ఈ ప్లాంట్ గాలిలో ఉండే బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోథైలీన్, జిలీన్, టోలున్ వంటి ప్రమాదకరమైన కణాలను ఫిల్టర్ చేయడానికి పని చేస్తుంది.

## మహిళల్లో పెరుగుతోన్న టోకోఫోబియా?

ప్రతీ ఒక్కరి ఏదో ఒక రకమైన ఫోబియా ఉంటుంది. కొందరికీ నీళ్లు అంటే భయంగా ఉంటుంది. మరికొందరికీ నలుగురిలో కలవడం అంటే భయంగా ఉంటుంది. దీనినే ఫోబియాగా అభివర్ణిస్తుంటారు. ఫోబియా అనే ఒక మానసిక వ్యాధికి లక్షణంగా చెబుతుంటారు. ఇటీవల ఇలాంటి ఫోబియాలు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మహిళలను కొత్త రకమైన ఫోబియా వెంటాడుతోంది. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మహిళలను టోకోఫోబియా అనే సమస్య వేధిస్తోంది. ఇంతకీ ఏంటీ సమస్య.? దీనివల్ల జరిగే నష్టాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. మహిళలు సంతానం పట్ల భయంతో ఉండడమే టోకోఫోబియా. ఇది ఒక మానసిక సమస్య. ఈ ఫోబియా కారణంగా మహిళలు గర్భం దాల్చడం, పిల్లలకు జన్మనివ్వడం విషయంలో భయపడుతుంటారు. ఈ భయం మహిళల జీవితాలను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. గర్భం దాల్చడం, డెలివరీ విషయంలో లేదా నవజాత శిశువుకు సంబంధించి ఏదైనా చెడు అనుభవం ఎదురుకావడం, లేదా ఇతరులకు జరిగిన చెడు అనుభవాల కారణంగా ఈ ఫోబియా వస్తుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ సమయంలో సంభవించే శారీరక మార్పులు, ఆరోగ్య ప్రమాదాల గురించి కూడా ఆందోళన చెందుతుంటారు. నిరాశ, ఆందోళన, అపోహలు, అనవసరమైన భయాలు టోకోఫోబియాకు కారణమవుతుండొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ



ఫోబియాతో బాధపడేవారు ఎలాంటి సందేహం లేకుండా మానసిక నిపుణులు సంప్రదించాలని చెబుతున్నారు. అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడొచ్చని నిపుణులు చెబుతున్నారు.

## గొంతు నొప్పి వ్యాధులకు సంకేతం కావొచ్చు..



గొంతు నొప్పి సర్వసాధారణమైన సమస్య. కాస్త వాతావరణంలో మార్పు కనిపించినా, తాగే నీరు మారినా వెంటనే గొంతి నొప్పి మొదలవుతుంది. అయితే గొంతు నొప్పికి జలుబు, దగ్గు మొదలు ఎన్నో రకాల కారణాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ కొన్ని సందర్భాల్లో గొంతు నొప్పిని అస్సలు లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా గొంతు నొప్పితో ఇబ్బంది పడుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఎక్కువ కాలం గొంతు నొప్పితో బాధపడుతుంటే అది తీవ్ర సమస్యకు సంకేతంగా భావించాలని సూచిస్తున్నారు. గొంతు నొప్పి రావడానికి ప్రధాన కారణాల్లో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేస్తే.. రుమాటిక్ ఫీవర్, కిడ్నీ వాపు, కిడ్నీలో చీము వంటి ప్రమాదాలు వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఎక్కువ రోజులు గొంతు సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. గొంతు నొప్పి ఎక్కువ కాలం ఉంటే అది క్యాన్సర్‌కు లక్షణంగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా గొంతు క్యాన్సర్ స్వరపేటిక, ఫారింక్స్ లేదా టాన్సిల్స్ నుంచి ప్రారంభమవుతుంది. ఇలాంటి సమయాల్లో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. తీవ్రమైన అలెర్జీల కారణంగా కూడా గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ధుమ్ము, మట్టి లేదా పలు రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం కూడా ఈ అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి లక్షణం కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇక యాసిడ్ రిఫ్లక్స్ లేదా గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వంటి వ్యాధుల కారణంగా కూడా గొంతులో నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా కడుపులో యాసిడ్ కారణంగా గొంతు నొప్పికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధులలో, ఇది తరచుగా నొప్పిని కూడా కలిగిస్తుంది. గొంతు నొప్పి నుంచి బయటపడాలంటే జీవనశైలిలో మార్పులు తీసుకురావాలి. గొంతు నొప్పి సమస్య నుంచి బయటపడాలంటే కొన్ని సహజ చిట్కాలను పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తేనె, అల్లం వంటి వాటిని తీసుకోవడం. మిరియాల టీ తాగడం వంటి వాటివల్ల గొంతు నొప్పి తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు.

## ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ అన్నం ప్రమాదకరమా.?



ప్రస్తుతం ప్రతీ ఒక్కరి ఇంట్లో ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ అనివార్యం మారింది. ఎంచక్కా రైస్ కుక్కర్‌లో బియ్యం కడిగి స్విఛ్ ఆన్ చేస బయటకు వెళు న్నారు. ఇంటికి వచ్చే లోపు వేడివేడిగా అన్నం రడీ అవుతుంది. ఒక్కసారి కూడా అటు చూడాల్సిన అవసరం లేదు. బిజీ జీవితంలో ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ ఎంతో ఉపయోగపడుతుంది. దీంతో చాలా మంది వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లలో వండిన అన్నం తినడం ఆరోగ్యానికి మంచిది కాదనే వాదన ఎప్పటి నుంచో వినిపిస్తోంది. అయితే చాలా మంది వీటిని ఉపయోగిస్తూనే ఉన్నారు. ఇంతకీ నిజంగానే ఈ కుక్కర్లలో వండే అన్నం ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందా.? ఇందులో ఎంత వరకు నిజం ఉంది.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఎలక్ట్రిక్ కుక్కర్లలో వండే అన్నం ఆరోగ్యానికి మంచిది కాదని పరిశోధకులు తేల్చి చెబుతున్నారు. రైస్ కుక్కర్ తయారీకి ఉపయోగించే అల్యూమినియం ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. అల్యూమినియం పాత్రల్లో వంట చేయటం.. అలా తయారు చేసిన ఆహారాన్ని నిల్వ చేయడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని అంటున్నారు. ఇలాంటి పాత్రల్లో వండిన ఆహారం తినడం వల్ల పొట్టలో నొప్పి, గ్యాస్, కడుపుబ్బరం వంటి సమస్యలకు దారి తీస్తుందని అంటున్నారు. అలాగే గుండె సమస్యలకు, కీళ్లవాతం, మధుమేహం, నడుము నొప్పి, అధిక బరువు వంటి ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలకు కూడా కారణమవుతుందని అంటున్నారు. కాబట్టి వీలైనంత వరకు రైస్ కుక్కర్లకు బదులుగా మామూలు పాత్రలను ఉపయోగించాలని చెబుతున్నారు. అలాగే వంట గదికి మంచి వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు.

## దేవుడి ఉంగరాలు ధరిస్తున్నారా..



ఈ మధ్య కాలంలో మెడలోని చెయిన్స్‌కి, హారాలకు, నక్లెస్‌లకు, చేతికి పెట్టుకునే ఉంగరాలకు దేవుడి ప్రతిమలున్న వాటిని ధరిస్తున్నారు. ప్రతీ ఒక్కరికి ఇది ఒక ఫ్యాషన్‌గా మారింది. ట్రెడిషనల్ గోల్డ్ ధరించడం మంచిదే. కానీ వీటిని ధరించాక కూడా కొన్ని రకాల పద్ధతులు ఉంటాయి. అవి పాటించకపోతే మాత్రం వాటిని ధరించడం వలన లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయి. మరి ఆ నియమాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. దేవుడి ఉంగరాలు ధరించే ముందు పూజలు, అభిషేకాలు ధరించాలి. అప్పుడే మీరు ధరించే వాటికి శక్తి వస్తుంది. మరి దేవుడి ఉన్న ఉంగరాలు ధరిస్తే ఎలాంటి నియమాలు పాటించాలో ఇప్పుడు తెలుసుకోండి. ఇలా ధరించాలి: దేవుడి ప్రతిమ ఉన్న ఉంగరాలు చాలా మంది ధరిస్తూ ఉంటారు. కానీ వీటిని ఎలా ధరించాలో కూడా తెలీదు. ఏదైనా గుడిలో పూజ చేయించి ధరించాలి. అలాగే దేవుడి ప్రతిమ తల.. చేతి మణికట్టు వైపు ఉండేలా ధరించాలి. చేతి పిడికిలి బిగించి చూస్తే.. కాళ్లు కిందకు ఉండాలి. ఇలా ధరిస్తే మంచిది. మాంసాహారం తినకూడదు: చాలా మంది చేసే తప్పు ఏంటేంటే చేతికి దేవుడి ప్రతిమ ఉన్న ఉంగరాలను ధరించి మాంసాహారం తినేస్తారు. ఇది చాలా తప్పు. ఇంట్లో ఎలా మాంసాహారం వండితే దేవుడికి దూరంగా ఉంటారో.. అలాగే ఈ రింగ్స్ కూడా అంతే. మీరు మాంసాహారం తినేటప్పుడు ఉంగరాలు తీసేయడం మంచిది. దేవుడి ఉంగరాలు పెట్టుకుని ఎన్నో తప్పులు కూడా చేస్తూ ఉంటారు. వాటిల్లో ధూమ పానం, మద్యపానం కూడా ఒకటి. ధూమ పానం, మద్యపానం చేసేటప్పుడు కూడా గాడ్ రింగ్స్ ఏమన్నా ఉంటే తీసి జాగ్రత్తగా ధరించాలి. ఇంట్లో దేవుడు ఉంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో.. ఒంటిపై దేవుడికి సంబంధించిన వస్తువులు ఉన్నా అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. కాబట్టి దేవుడి ప్రతిమ ఉన్న ఉంగరాలను కేవలం పూజల సమయంలో ధరించడం మంచిది. రోజువారీ ధరించడం అంత మంచిది కాదు.

## ఈ ఆసనం వేశారంటే పొట్ట లోపలికి పోవాల్సిందే..



యోగాలో ఎన్నో రకాల ఆసనాలు ఉన్నాయి. ఒక్కో ఆసనానికి ఒక్కో ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి అనారోగ్య సమస్యలైనా యోగాతో తగ్గించుకోవచ్చు. కాస్త సమయం పట్టినా నేచురల్‌గా తగ్గించడం వల్ల అన్నీ ప్రయోజనాలే. ఈ రోజుల్లో చాలా మంది బెల్లీ ఫ్యాట్‌తో ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి వాళ్లు కఫాలభాతి ఆసనం వేయడం వల్ల చాలా మంచిది. యోగా జ్ఞానాన్ని కూడా పెంచుకోవచ్చు. మరి ఈ ఆసనం వేయడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. ఈ ఆసనం వేయడం వల్ల ఊపిరి తిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. కఫాలభాతి వేయడం వల్ల దీర్ఘకాలంగా శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సంబంధిత సమస్యలన్నీ తగ్గుతాయి. జీవక్రియ అనేది వేగంగా పెరుగుతుంది. ఈ ఆసనం వేయడం వల్ల ఉదరకండరాలపై కూడా ఒత్తిడి పడుతుంది. కాబట్టి బెల్లీ ఫ్యాట్ అనేది ఈజీగా కరుగుతుంది. తద్వారా బెల్లీ ఫ్యాట్ చక్కగా కంట్రోల్ అవుతుంది. ప్రతి రోజూ ఓ పది నిమిషాలు చేసినా.. బెస్ట్ రిజల్ట్స్ ఉంటాయి. కఫాలభాతి ఆసనం వేయడం వల్ల నాడీ వ్యవస్థ కూడా చక్కగా పని చేస్తుంది. ఒత్తిడి, ఆందోళన అనేవి తగ్గి.. మెదడు, శరీరం రిలాక్స్ అవుతాయి. ఇమ్యూనిటీ కూడా బల పడుతుంది.

# విరాట్ కోహ్లీపై స్లెడ్జింగ్ వద్దు

## గ్లెన్ మెక్‌గ్రాత్



న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయిన భారత్ మరో భారీ 'పరీక్ష'కు సిద్ధమైంది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే ఢీకొట్టనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నవంబర్ 22 నుంచి మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ గైర్హాజరీలో బ్యాటింగ్ విభాగాన్ని నడిపించాల్సిన బాధ్యత విరాట్ కోహ్లీపైనే ఉంది. గత కొన్ని సిరీసుల్లో అతడి ఫామ్ గొప్పగా ఏమీలేదు. కానీ, ఆసీస్ గడ్డపై కోహ్లీకి మంచి రికార్డే ఉంది. భారత్ హ్యాట్రిక్‌కు అడ్డుకట్ట వేసి.. ఈసారైనా సిరీస్‌ను పట్టేయాలనే లక్ష్యంతో ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. విరాట్‌ను మరోసారి భారీ స్కోర్లు చేయనీయకుండా చేస్తే .. సిరీస్‌లో ఆసీస్ పైచేయి సాధిస్తుందని మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుత సారథి పాట్ కమిన్స్ స్లెడ్జింగ్ చేసే అవకాశాలు చాలా తక్కువని మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు. "భారత జట్టుపై తీవ్ర ఒత్తిడి ఉండటం సహజమే. కివీస్ చేతిలో 0-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు పెద్దగా ఫామ్‌లో లేరు. విరాట్ కోహ్లీపై భారం ఎక్కువే ఉంటుంది. ఆసీస్ బౌలర్లు అతడిని టార్గెట్ చేస్తారనడంలో సందేహం లేదు. కానీ, కోహ్లీకి మాపై ఇక్కడ మంచి రికార్డే ఉంది. అతడిని స్లెడ్జింగ్ చేయడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. అది ఆసీస్‌పైనే తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. ఒత్తిడిలో ఉన్న అతడిని కదిలించకుండా ఆడనివ్వాలి. ఒక్కసారి పుంజుకుంటే మాత్రం కోహ్లీని ఆపడం ఎవరి తరమూ కాదు. కెప్టెన్ పాట్ కమిన్స్ సాధారణంగా స్లెడ్జింగ్ చేయడు. కానీ, ఈసారి చేస్తే మాత్రం సంతోషమే. కమిన్స్ భావోద్వేగ ప్లేయర్. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చవిచూశాడు. కానీ, కోహ్లీని స్లెడ్జింగ్ చేయొద్దని మరోసారి చెబుతున్నా. ఒక్కసారి ఫైర్ అయ్యాడంటే తిరిగి చెల్లించేందుకు సిద్ధంగా ఉంటాడు" అని మెక్‌గ్రాత్ వెల్లడించాడు. "స్వదేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన భారత్‌కు ఆసీస్ పర్యటనలో వెనుక నుంచి మంచి కిక్ అవసరం. అప్పుడే బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా బలంగా పోటీనివ్వగలదు. ఒక్క సిరీస్‌లో ప్రదర్శన బాగోలేనంత మాత్రాన తేలికగా తీసుకోవడానికి లేదు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్ఇండియాకు చాలా అనుభవం ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలంటే భారత్‌తోపాటు ఆస్ట్రేలియాకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా వెనుకపడిపోవడం ఖాయం. గత రెండు పర్యాయాలు మా జట్టుకు ఇక్కడ ఎదురు దెబ్బ తగిలింది" అని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించాడు.



# రోహిత్ ఆడితే బాగుంటుంది

### - మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ

"రోహిత్ భార్య రితిక రెండో బిడ్డకు జన్మనిచ్చారు. అతడు పెర్త్ టెస్టుకు అందుబాటులో ఉండకపోవచ్చని వార్తలు వస్తున్నాయి. అయితే, ఇలాంటి పెద్ద సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడా కెప్టెన్ వదిలేయకూడదు. ఇంకా వారం రోజుల సమయం ఉంది. రోహిత్ ఆస్ట్రేలియా వెళ్లి తొలి టెస్టు ఆడితే బాగుంటుంది. ఒకవేళ నేను అతడి స్థానంలో ఉంటే కచ్చితంగా వెళ్లి ఆడేవాడినే. ఆసీస్‌తో సిరీస్ ప్రారంభానికి మంచి నాయకత్వం అవసరం. గతంలో అతడిని టెస్టు కెప్టెన్సీ తీసుకోవాలని చాలాసార్లు మాట్లాడి ఒప్పించా. టెస్టులకు సారథ్యం వహించకుండా కెరీర్ ముగించవద్దని చెప్పా. వర్క్‌లోడ్ గురించి నేను అస్సలు పట్టించుకోను" అని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ వ్యాఖ్యానించాడు.

# పాకిస్థాన్ హెడ్‌కోచ్ మారుతుండు..




పాకిస్థాన్ ఇప్పుడు హెడ్‌కోచ్‌ను తప్పించేందుకు సిద్ధమవుతోంది. విదేశీ కోచ్‌ల కంటే స్వదేశీయులకే పట్టం కట్టాలని భావిస్తున్న పీసీబీ కీలక నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం రెడ్ బాల్ కోచ్‌గా సేవలందిస్తున్న జేసన్ గిలెస్పీకి బైబై చెప్పాలనుకుంటోంది. గిలేస్పీ స్థానంలో తమ దేశానికే చెందిన మాజీ పేసర్ అకీబ్ జావెద్‌కు కోచ్‌గా బాధ్యతలు అప్పగించేందుకు పావులు కదుపుతోంది. మాజీ పేసర్ అయిన జావేద్ ప్రస్తుతం శ్రీలంక బౌలింగ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత కొత్త కోచ్‌గా జావెద్ పేరును అధికారికంగా పీసీబీ ప్రకటించనుందని టాక్. టీ20 వరల్డ్ కప్ అనంతరం కోచ్‌గా వచ్చిన గ్యారీ కిర్‌స్టెన్ రాజీనామా చేయడంతో పీసీబీ అంతర్మథనంలో పడింది. మూడు ఫార్మాట్లకు ఒకే కోచ్ సూత్రాన్ని పాటించాలని తొలుత అనుకుంది. ప్రస్తుతం టెస్టు జట్టు కోచ్‌గా ఉన్న జేసన్ గిలెస్పీకే వన్డే, టీ20 కోచ్‌గా పగ్గాలు ఇవ్వాలని పీసీబీ భావించింది. అయితే.. అందుకు అతడు సిద్దంగా లేనని చెప్పాడేమో.. ఇక లాభం లేదనుకొని జావెద్‌ను తీసుకోవాలని పాక్ బోర్డు నిర్ణయించుకుంది. మాజీ స్పీడ్‌స్టర్ అయిన జావేద్ 1992లో వరల్డ్ కప్ ెగలిచిన పాకిస్థాన్ జట్టులో సభ్యుడు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత అతడు బౌలింగ్ కోచ్‌గా అవతారమెత్తాడు. జావేద్ కోచ్‌గా ఉన్న సమయంలోనే పాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్( 2009) చాంపియన్‌గా అవతరించింది. అనంతరం అతడు పసికూన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టు కోచ్‌గా సేవలందించాడు. జావేద్ శిక్షణలో రాటుదేలిన యూఏఈ జట్టు వన్డే, టీ20 స్టేటస్ దక్కించుకుంది. అంతేకాదు 2015 వరల్డ్ కప్‌లో ఆడింది. కోచ్‌గా సూపర్ ట్రాక్ రికార్డు ఉన్న జావేద్.. లంక క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కిస్తాడా? లేదా? చూడాలి. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ (%ూూా%)లో లాహెూర్ క్యాలండర్స్ జట్టుకు హెడ్‌కోచ్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్‌గా జావేద్ పని చేస్తున్నాడు.



# చైనాకు చెక్.. సెమీస్‌కు ఇండియా విమెన్స్

**రాజ్‌గిర్ :** డిఫెండింగ్ చాంపియన్ ఇండియా విమెన్స్ హాకీ టీమ్.. ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో దుమ్మురేపింది. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో 3-0తో ఒలింపిక్ సిల్వర్ మెడలిస్ట్ చైనాకు చెక్ పెట్టి సెమీస్‌లోకి దూసుకెళ్లింది. ఇండియా తరఫున సంగీతా కుమారి (32వ ని), సలీమా టీటీ (37వ ని) ఫీల్డ్ గోల్స్ చేయగా, దీపిక (60వ ని) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. ఓవరాల్‌గా ఈ టోర్నీలో ఇండియాకు ఇది వరుసగా నాలుగో విజయం. మొత్తం 12 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో కొనసాగుతోంది. చైనా (9) రెండో ప్లేస్‌లో ఉంది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఇండియా.. చైనా డిఫెన్స్‌లోకి చొచ్చుకుపోయింది. రెండో హాఫ్‌లో స్ట్రాటజీ మార్చి అటాకింగ్ పెంచింది. దీంతో ఐదు నిమిషాల వ్యవధిలోనే రెండు ఫీల్డ్ గోల్స్ వచ్చాయి. ఈ దశలో స్కోరు సమం చేసేందుకు చైనీయులు చేసిన ప్రయత్నాన్ని ఇండియా డిఫెన్స్ సమర్థంగా నిలువరించింది. ఇక చివరి నిమిషంలో లభించిన పెనాల్టీని దీపిక గోల్‌గా మలిచి చిరస్మరణీయ విజయాన్ని అందించింది. ఆదివారం జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇండియా.. జపాన్‌తో తలపడుతుంది. ఇతర మ్యాచ్‌లో జపాన్ 2-1తో మలేసియాపై, కొరియా 4-0తో థాయ్‌లాండ్‌పై గెలిచాయి.



ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సన్నగిల్లుతున్న వేళ టీమిండియా కీలక సిరీస్ ఆడనుంది. అది కూడా పేస్, బౌన్స్‌కు స్వర్గధామమైన ఆస్ట్రేలియా గడ్డపై. ఏమాత్రం తడబడినా డబ్ల్యూటీసీ ఫైనల్ చాన్స్ లేనట్టే. అవును.. బోర్గర్ -గవాస్కర్ ట్రోఫీకి మరో ఐదు రోజులే ఉంది. నవంబర్ 22న తొలి టెస్టు మ్యాచ్‌కు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండడం లేదు. ఈమధ్యే భార్య రితికా పండంటి మగబిడ్డకు జన్మనివ్వడంతో హిట్‌మ్యాన్ కొన్నిరోజులు కుటుంబంతో గడుపనున్నాడు. ఈ నేపథ్యంలో వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా పెర్త్ టెస్టులో జట్టును నడిపించనున్నాడు. అయితే.. తుది జట్టు ఎంపిక కోచ్ గౌతం గంభీర్, బుమ్రాలకు సవాల్‌గా మారింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌కు జోడీగా ఎవరిని పంపాలి? అనేది తేలలేదు. మోచేతి గాయం నుంచి కోలుకున్న కేఎల్ రాహుల్‌తో ఓపెనింగ్ చేయించాలా? లేదా రంజీల్లో సెంచరీల మోత మోగించిన అభిమన్యు ఈశ్వరన్‌ను ఆడించాలా? అనే సమస్య మొదలైంది. కుర్రాడు సాయి సుదర్శన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. మరోవైపు మిడిలార్డర్‌లో కీలకమైన శుభ్‌మన్ గిల్ బొటనవేలు గాయంతో తొలి టెస్టు ఆడడం అనుమానంగానే ఉంది. ఇక.. పేస్ యూనిట్‌లో మూడో బౌలర్‌గా ఎవరిని తీసుకోవాలి? అనేది కూడా ప్రశ్నార్ధకంగానే మారింది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఫామ్ చాటుకున్న సీనియర్ పేసర్ మహ్మద్ షమీని ఇంకా స్క్వాడ్‌కు ఎంపిక చేయలేదు.

# తొలి టెస్ట్‌కు రోహిత్ దూరం!

## కెప్టెన్‌గా బుమ్రా..

దాంతో, మూడో పేసర్ స్థానం కోసం ఐపీఎల్ హీరో హర్షిత్ రానా, ప్రసిధ్ కృష్ణల మధ్య పోటీ నెలకొంది. అయితే.. టెస్టులు ఆడిన అనుభవం గల ప్రసిధ్ అవకాశం దక్కించుకునే వీలుంది. కానీ, మాటలతో, చేష్టలతో కవ్వించే ఆసీస్ ఆటగాళ్లకు నోటితోనే కాకుండా చేతలతోనే సమాధానం చెప్పగలడు ఫ్లయింగ్ కిస్ పేసర్ హర్షిత. దాంతో, తుది జట్టు కూర్పు నిజంగా పెద్ద చాలెంజింగ్ అవుతోంది. ఇక పెర్త్ టెస్టు అంటే చాలు గత పర్యటనలో చేదు అనుభవం గుర్తుకొస్తుంది. కంగారూ పేసర్లు నిప్పులు చెరిగిన వేళ టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే.. ఆ తర్వాత తేరుకొని మెల్‌బోర్న్, సిడ్నీ, గబ్బాలో జయభేరి మోగించి సిరీస్ కైవసం చేసుకుంది. అనంతరం భారత పర్యటనలోనూ ఆసీస్‌ను చిత్తు చేసిన రోహిత్ సేన ట్రోఫీని ముద్దాడింది. ఇప్పుడు కూడా ట్రోఫీ గెలిస్తే భారత్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. కానీ, విరాట్ కోహ్లీ పెద్దగా ఫామ్‌లో లేడు. ఆస్ట్రేలియా గడ్డపై చిచ్చరపిడుగు యశస్వీకి ఇదే తొలి సిరీస్. గత ఐదు పర్యటనల్లో జట్టు విజయాల్లో భాగమైన నయావాల్ ఛతేశ్వర్ పుజారా, మాజీ సారథి అజింక్యా రహానేలు ఇప్పుడు స్క్వాడ్‌లో లేరు. దాంతో, ఓపెనర్లు విఫలమైతే ఇన్నింగ్స్ నిర్మించాల్సిన బాధ్యత కోహ్లీతో పాటు గిల్, రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్‌లపై పడనుంది. ఆసీస్ పేసర్లు, స్పిన్నర్లను ఉతికేయడం పంత్‌కు ఎలాగూ కొట్టినపిండే. కానీ, అతడికి సహకారం అందించేవాళ్లు కావాలి. మరి పెర్త్ టెస్టులో కెప్టెన్ బుమ్రా తన వ్యూహాలను ఏ మేరకు అమలు చేస్తాడో చూడాలి.



# విండీస్‌కు ఓదార్పు విజయం

స్వదేశంలో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఎట్టకేలకు వెస్టిండీస్ గెలుపొందింది. వరుసగా మూడు మ్యాచుల్లో చిత్తుగా ఓడి సిరీస్ పోగొట్టున్న విండీస్ జట్టు శనివారం ఓదార్పు విజయంతో పరువు కాపాడుకుంది. సెయింట్ లూసియాలో ఇంగ్లండ్ నిర్ధేశించిన 219 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68), షాయ్ హెూప్(54)లు అర్ధ శతకాలతో మెరిశారు. దాంతో మరో ఓవర్ ఉండగానే కరీబియన్ జట్టు మ్యాచ్‌ను ముగించింది. వన్డే సిరీస్‌లో దుమ్మురేపిన వెస్టిండీస్ తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్లో మాత్రం తడబడింది. వరుసగా మూడు మ్యాచుల్లో పరాజయంతో ఇంగ్లండ్‌కు సిరీస్ సమర్పించుకుంది. ఇక నాలుగో మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్ 218 పరుగులు కొట్టగా.. ఇక కరీబియన్ల పని అయిపోయి-ంనట్టే అనిపించింది. కానీ, గత మ్యాచుల్లో విఫలమైన ఓపెనర్లు ఎవిన్ లెవిస్(68), షాయ్ హెూప్(54)లు 9.1 ఓవర్లలోనే 136 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. ఆ తర్వాత ఇంగ్లండ్ పట్టుబిగించినా కెప్టెన్ రొవ్‌మన్ పావెల్(38), ఆల్‌రౌండర్ షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(29 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చారు. ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిన విండీస్ సిరీస్‌లో బోణీ కొట్టింది. హ్యాట్రిక్ విక్టరీలతో పొట్టి సిరీస్ గెలుపొందిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ఫిల్ సాల్ట్(55), విల్ జాక్స్(25)లు విండీస్ బౌలర్లను దంచేస్తూ 50 ప్లస్ భాగస్వామ్యం నిర్మించారు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ జోస్ బట్లర్(38), జాకబ్ బెథెల్(62)లు ధనాధన్ ఆడడంతో ఇంగ్లండ్ స్కోర్ పరుగులు పెట్టింది. ఆఖర్లో సామ్ కరన్(24 నాటౌట్) రెండు సిక్సర్లు బాదగా పర్యాటక జట్టు 5 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో గుడకేశ్ మోతీ మాత్రమే రెండు వికెట్లతో రాణించాడు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Movie Time మూవీ టైమ్

# నటి కస్తూరికి రిమాండ్

## సెంట్రల్ జైలుకు తరలింపు

తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యల కేసులో నటి కస్తూరి కి కోర్టు రిమాండ్ విధించింది. 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ ఆదివారం ఎగ్మోర్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈనెల 29 వరకు రిమాండ్‌లో ఉండనున్నారు. ప్రస్తుతం కస్తూరిని పోలీసులు చెన్నైలోని పుళల్ సెంట్రల్ జైలుకు తరలిస్తున్నారు. నవంబర్ 3న చెన్నైలోని బ్రాహ్మణ సమాజ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి.. తమిళనాడులో ఉంటున్న తెలుగు ప్రజలు 300 ఏళ్ల క్రితం తమిళ రాజుల భార్యలకు సేవలు చేయడానికి వచ్చారని.. కానీ ఇప్పుడు ఆ తెలుగోళ్లే తమిళ వాళ్లమని చెప్పుకుంటూ చలామణీ అవుతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ పెను దుమారం రేపాయి.





# నా బాధ్యత మరింత పెరిగింది..

## మృణాల్ ఠాకూర్

'సీతారామం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఠాకూర్.. తెలుగు ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకుంది. తర్వాత వచ్చిన 'హాయ్ నాన్నా' చిత్రం మరిత క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ.. వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఇక ఈ ఏడాది 'ది ఫ్యామిలీ స్టార్, కల్కి 2898ఏడీ' నటించి మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వం-సగా నాలుగు సినిమాలు చేస్తున్న మృణాల్.. తెలుగులో మాత్రం మూవీ అనౌన్స్ చెయ్యలేదు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ తన సినిమాల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "సీతారామం, హాయ్ నాన్నా' వంటి కథలు నన్ను ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చాయి. నన్ను వాళ్లు ఇంట్లో అమ్మాయిగా భావిస్తున్నారు. దీంతో మూవీస్ విషయంలో నా బాధ్యతను మరింత పెరిగింది. అందుకే నా సినిమాలతో ప్రేక్షకులను ఎప్పటికీ నిరాశపరచాలనుకోవట్లేదు. ఈ మధ్య కాలంలో నేను చాలా స్క్రిప్టులు వింటున్నాను. ఎంతో మంది చిత్రనిర్మాతలు నాదగ్గరికి వచ్చి 'మీతో ఈ సినిమా చేయాలని ఉంది.. కానీ, మీరు 'సీతారామం' లాంటి సినిమాలతో ఓ బెంచ్‌మార్క్‌ను సెట్ చేశారు. దానికి తగ్గట్టే కొంచెం లేట్ అయినా మీ కోసం ప్రత్యేకంగా మంచి పాత్రను రాసి మీ ముందుకు వస్తాము' అని చెబుతున్నారు. ఈ విషయంలో నాకు కొంత తృప్తిగా ఉంది. ఇప్పుడే నేను నా కెరీర్‌లో ఒక్కో మెట్టు ఎక్కుతున్నాను. నేను ఇంకా చాలా దూరం ప్రయాణించవలసి ఉంది' అంటూ చెప్పుకొచ్చింది.



# సమంతకు అమాంతం క్రేజ్ తెచ్చిపెట్టిన సిటాడెల్

పర్ఫెక్ట్ ఒక్కటి పడితే చాలు... ఓవర్‌నైట్ క్రేజ్ సొంతమవుతుంది. అలాంటిది 150 దేశాల్లో హవా చాటుతున్న ప్రాజెక్ట్ తో ప్రాజెక్ట్ కావడమంటే మాటలా? ఏదేమైనా కమ్‌బ్యాక్‌ని సామ్ గట్టిగా ప్లాన్ చేసుకున్నారనే పేరు బాగా వినిపిస్తోంది. ఇంతకీ సమంత నెక్స్ట్ ఇయర్ ఎలా ఉండబోతోంది? సిటాడెల్‌హనీ బన్నీని మీరు చూశారా? ఇంకా చూడలేదా?... ఇలాంటి డిస్కషనే జరుగుతోంది డిజిటల్ కంటెంట్ లవర్స్ మధ్య. అమేజాన్‌లో రిలీజ్ అయిన సిటాడెల్‌కి మంచి స్పందన వస్తోంది. వరల్డ్ వైడ్ ఎక్కువ మంది చూసిన సీరీస్‌గా క్రెడిట్ సొంతం చేసుకుంది సిటాడెల్. దాదాపు 200 కంట్రీస్‌లో సిటాడెల్ హనీ బన్నీ ప్రసారమవుతోంది. అందులో 150 దేశాల్లో టాప్‌లో ఉంది ఈ సీరీస్. అసలు ప్రాజెక్ట్ పూర్తి చేయడమే కష్టంగా అనిపించిందని, ఇప్పుడు ఇంత మంది ఆదరణ చూస్తుంటే కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని అంటున్నారు మేకర్స్. వరల్డ్ వైడ్ సిటాడెల్ తుఫాను క్రియేట్ చేస్తోంది. ఆదరణకు చాలా హ్యాపీగా ఉందని అంటున్నారు సామ్. సిటాడెల్ సీక్వెల్‌ని వెబ్ సీరీస్‌గా కాకుండా, గా తీసే ప్లాన్స్ లో ఉన్నారట మేకర్స్. అదే జరిగితే సామ్ రీఎంట్రీ నార్త్ లో భారీగా ఉన్నట్టే లెక్క. నేను ఫిట్‌గా ఉన్నాను. రెడీ టు డు వర్క్ అని ఇప్పటికే హింట్ ఇచ్చిన సామ్.. ఇకపై రెగ్యులర్ ప్రాజెక్టులతో రెచ్చిపోవడం గ్యారంటీ అనే మాట వినిపిస్తోంది.

# పుష్ప 2 : ది రూల్ ట్రైలర్ రిలీజ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పుష్ప 2 : ది రూల్ సినిమా ట్రైలర్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో ఎపుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పుష్ప 2 : ది రూల్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ ట్రైలర్ విశేషాలేంటో చూద్దాం.. ముందుగా భారీ డబ్బులతో కూడిన విజువల్స్ తో జగపతి బాబు చెప్పే "ఎవడ్రా వాడు.. డబ్బంటే లెక్కలేదు.. పవర్ అంటే భయం లేదు.. " అనే డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత యాక్షన్ సన్నివేశాలతో పుష్ప రాజ్ అల్లు అర్జున్ ఎంట్రీ ఇస్తాడు. శ్రీవల్లీ నా పెళ్ళాం.. పెళ్ళాం మాట మొగుడు వింటే ఎట్లా ఉంటాడో చూపిస్తా అంటూ అల్లు అర్జున్ రష్మికతో చెప్పే డైలాగ్స్ హైప్ పెంచాయి. భన్వర్ సింగ్ షెకావత్ పార్టీ ఉంది పుష్ప అంటూ ఫహాద్ ఫజిల్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ సన్నివేశాల్లో పుష్పరాజ్ ని భన్వర్ సింగ్ షెకావత్ బాగానే టార్గెట్ చేసినట్లు తెలుస్తుంది. అయితే మధ్యమధ్యలో ఇతర దేశాలలో పోర్ట్ లలో జరిగే కొన్నిసన్నివేశాలు సస్పెన్స్ క్రియేట్ చేశాయి. చివర్లో పుష్ప అంటే ఫైర్ అనుకుంటివా.. కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ చెప్పే డైలాగ్ తో ట్రైలర్ ముగుస్తుంది. ఇందులో హీరోయిన్ రష్మిక కి పెద్దగా డైలాగులు లేకపోయినప్పటికే కనిపించిన కొన్ని సెకెన్లు బాగానే ఆకట్టుకుంది. ఇక డైరెక్టర్ సుకుమార్ టేకింగ్ సూపర్ గా ఉందని చెప్పవచ్చు. ముగ్గురు మ్యూజిక్ డైరెక్టర్లు దేవిశ్రీ ప్రసాద్, తమన్, అజినీష్ లోకనాథ్ లు బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఇచ్చారు. ఓవరాల్ గా చూస్తే సస్పెన్స్, యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో కట్ చేసిన ఈ ట్రైలర్ పుష్ప 2 సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ విషయం ఇలా ఉండగా పుష్ప 2 : ది రైజ్ డిసెంబర్ 05 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా రిలీజ్ కి ముందే 1060 కోట్లు ప్రీరిలీజ్ బిజినెస్ చేసింది. అంతేగాకుండా వరల్డ్ వైడ్ దాదాపుగా 11500 థియేటర్స్ లో రిలీజ్ కానుంది. ఇందులో మనదేశంలోనే ప్యాన్ ఇండియా భాషలలో దాదాపుగా 6500 స్క్రీన్స్ లో రిలీజ్ కాబోతోంది. దీంతో పుష్ప 2 రిలీజ్ మొదటి రోజే రూ.300 కోట్లు కలెక్ట్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.